మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 263 విశాఖపట్నం, 7 ఆగస్టు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

స్పీకర్ తనయుని వివాహానికి సీఎం

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో శనివారం జరిగిన శాసనసభాపతి తమ్మినేని సీతారాం, వాణిశ్రీ ఏకైక తనయుడు వెంకట చిరంజీవి నాగ్, మాధురి వివాహ పరిణయ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. తాడేపల్లి నుండి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి.. అక్కడ నుండి నేరుగా హెలికాప్టర్‌లో ఆముదాలవలస చేరుకున్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి తిమ్మాపురంలో గల హెలిపాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి స్పీకర్ తమ్మినేని దంపతులు సాదర స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణవేదిక వద్దకు సీఎం చేరుకున్నారు.వేద పండితులు మంత్రోచ్చరణలు మధ్య,నవ వధూవరులను ఆయన ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు. కళ్యాణ వేదిక వద్ద సుమారు 20 నిముషాలు గడిపిన సీఎం అనంతరం వేదిక నుండి తిరుగు పయనం అయ్యారు.సీఎం రాక సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.జిల్లా అడిషనల్ ఎస్ పి కె.శ్రీనివాసరావు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర వైఎస్సీ కోఆర్డినేటర్, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర స్థాంపులు, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, సీటిపాదలశాఖ మంత్రి అంబటి రాంబాబు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మత్స్య, పాడి పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, మాజీ ఉపముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్పర్సన్ సిరియా విజయ గారు,సిరియా సాయిరాజ్ గారు, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, డాక్టర్ కిల్లి రామ్మోహన్రావు,

(మిగతా 2లో)

హైటెక్ యుద్ధానికి భారత్ రెడీ అవుతోందా ?

సంప్రదాయంగా బలమైన ఆర్మీ నేవీ ఎయిర్ ఫోర్స్ బలగాల స్థానంలో హైటెక్ బలాన్ని సాంకేతికతను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. ఇప్పటికే ఇలాంటి సాంకేతికత మనకుంది. అయితే ఉన్న హైటెక్ టెక్నాలజీని మరింతగా అప్ గ్రేడ్ చేసుకునేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ముందు ముందు యుద్ధమంటే ఆర్మీ నేవీ ఎయిర్ ఫోర్స్ దళాల పాత్ర నామమాత్రమైపోతుందని కేంద్రం భావిస్తోంది. తాజాగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఈ విషయం బయటపడింది.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఒకవైపు ఆర్మీ నేవీ దళాలు పోరాటాలు చేస్తున్నా మరోవైపు సాంకేతికత ఆధారంగా ఒక దేశం మరో దేశం పై దాడులు చేసుకుంటున్న తీరు ప్రపంచ దేశాలు ఆసక్తిగా చూస్తున్నాయి. ఆఫ్ కోర్స్ ఉక్రెయిన్ వెనకాల అమెరికా లాంటి అగ్ర రాజ్యాలున్నాయి.

అమెరికా జర్మనీ ఫ్రాన్స్ లాంటి దేశాల సాయంతో రష్యాపై ఉక్రెయిన్ సాంకేతిక యుద్ధం కూడా చేస్తోంది. శాటిలైట్ నుంచి అందుతున్న సూచనలు సంకేతాల ఆధారంగా రష్యా-ఉక్రెయిన్ దేశాలు ఒకదానిపై మరొకటి దాడులు చేసుకుంటున్నాయి.

రెండు దేశాల్లోని ఆర్థిక వ్యాపార పరిశ్రమలను దెబ్బతీయటానికి పై దేశాలు

(మిగతా 2లో)

శిథిలమవుతున్న ఆలయాలను సందర్శించిన జీయర్ స్వామి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అత్యంత పౌరాణిక, చారిత్రక ప్రాధాన్యత కల్గిన పురాతన హిందూ దేవాలయాలను పరిరక్షించే విధంగా కార్యాచరణ చేయవలసిందిగా పరమహంస పరివ్రాజకులు త్రిదండి దేవనాథ జీయర్ స్వామి పిలుపు నిచ్చారు. విశాఖ బీచ్ రోడ్ లోని నారాజ ఆశ్రమం (చిన్న జీయర్ స్వామి వారి నిర్వహణలో వేద పాఠశాల) లో చాతుర్మాస్య దీక్ష నిర్వహిస్తున్న దేవనాథ జీయర్ స్వామి ప్రతి రోజు దేవాలయాలు, విద్యాలయాలను సందర్శిస్తున్నారు. ఈ పర్యటనలో జీయర్ స్వామి తమ వెంట సమైక్య ఉద్యమ యువజన సంఘాల ప్రతినిధి, స్వచ్ఛ్ భారత్ రికార్డ్ గ్రహీత ఆదారి కిషోర్ కుమార్ ను తీసుకుని వెళ్లారు. ఈ ప్రాంతంలో అలయాల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాటికి పునర్వైభవాన్ని కల్పించే విధంగా సంబంధిత అధికారులతో చర్చించవలసిందిగా సూచించారు. ఆలయాల్లో అర్చకులతో పాటు గా, ఇతర సిబ్బంది కూడా స్వామి పట్ల భక్తి శ్రద్ధలతో విధులు నిర్వహిస్తే ఆలయాలు వైభవంగా వెలుగొందుతాయన్నారు. దీనికి భక్తుల సహకారం కూడా అవసరం అన్నారు.

ఆదరణ కు నోచుకోని నారాయణీయ ఆలయం : దీనిలో భాగంగా విశాఖ శివారు ప్రాంతంలోని గుడిలోప లోగల శ్రీరంగనాథ స్వామి దేవాలయం, శ్రీ నరనారాయణ (బదరి నారాయణ) స్వామి దేవాలయాలను సందర్శించారు. ఈ రెండు దేవాలయాలు దేవాదాయ శాఖ పరిధి లోనివి కావడం గమనార్హం. శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి దేవాలయం కు అనుబంధంగా ఉన్న ఈ రెండు దేవాలయాలు అత్యంత పురాతనమైనవి కాగా, ఏ మాత్రం ప్రాచుర్యానికి నోచుకోలేదు. పైగా ఆలయంలో పారిశుధ్యం ఏమాత్రం లేకపోవడంతో స్వామి అవేదన చెందారు.

అలయం జనజీవన ప్రవంతికి దూరంగా ఉండడంతో అర్చకుడు సైతం రోజులో ఒక టైం లో వచ్చి దీపారాధన చేసి వెళ్లిపోతుండడం గమనార్హం. అర్చకుని కోసం స్వామి చాల సమయం వేచి ఉండవలసి వచ్చింది.

అంతరాలయంలోనికి అర్చకుడు వెళ్ళడానికే ఇబ్బందికరమైన వాతావరణం ఉండడం చూసిన జీయర్ స్వామి కనీసం ఆలయంలోని ఆరాధన ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు కదా అని స్థానిక అర్చకుని ప్రశ్నించగా. . దేవాదాయ శాఖ పరిధిలో ఉందని, తాము ఏమి చేయలేమని చెప్పడం గమనార్హం. అసలు ఈ ఆలయంలో ఉన్న మూలవిరాట్ పెరుమాళ్ ఎవరో కూడా అర్చకునికి తెలియని పరిస్థితి నెలకొంది. స్వామికి హారతి ఇచ్చిన సమయంలో జీయర్ స్వామి ఆలయంలో

(మిగతా 2లో)

రాష్ట్రంలో రానున్న మూడురోజులు అతిభారీ వర్షాలు

రాష్ట్రంలో రానున్న మూడురోజులు అక్కడక్కడ అతిభారీ వర్షాలు నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తు తం రాష్ట్రంపై ఉపరితల ద్రోణి ప్రభావం కొనసాగుతోంది. ఈ ద్రోణి బికనీర్, కోటా, రైసెన్, రాయ్‌పూర్, దిఘా మీదుగా ఆగ్నేయ దిశ నుంచి తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు ఉంది. ఇది సముద్రమట్టం నుంచి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు ఉపరితల ద్రోణికి అనుబంధంగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లోని ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టానికి సగటున 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్నట్టు వివరించింది. ఉపరితల ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో గత రెండ్రోజులుగా భారీ వర్షా లు నమోదవుతుండగా.. రానున్న మూడు రోజులు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం..

వాయవ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నైరుతి సీజన్ ప్రారంభమైన తర్వాత తొలిసారిగా వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనున్నట్లు తెలిపింది. ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు మరింత జోరందుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఈనెల రెండో వారంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి, అతిభారీ, అత్యంత భారీ వర్షాలు నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రస్తుతం నైరుతి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 40.42 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. శుక్రవారం ఉదయానికి 74.28 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సగటు సాధారణ వర్షపాతం కంటే 84 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది.ఇక నైరుతి సీజన్ పూర్తయ్యే నాటికి రాష్ట్రవ్యాప్తంగా 72.5 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. ఇప్పటికే అంతకు మించి వర్షపాతం నమోదు అయింది. ఈ నేపథ్యంలో సీజన్ ముగిసే నాటికి రికార్డు స్థాయిలో అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది.

నగరంలో పర్యటించిన మున్సిపల్ మంత్రి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంతో పేరున్న విశాఖ నగరాన్ని మరింత సుందరీకరణంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన 3, 4వ జోన్ ల పరిధిలోని కేజీహెచ్, కలెక్టర్ ఆఫీస్, ఆఫీషియల్ కాలనీ, జాలారి పేట, చిన్న వాల్తేర్, ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ తదితర ప్రాంతాలలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పర్యటనలో నగరంలో పారిశుధ్యం పనులను స్వయంగా పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులకు కావలసిన భద్రతాపరమైన యాప్రాన్లు, గ్లౌజులు, మాస్కులతో పాటు పనిముట్లు సకాలంలో అందించాలని కమిషనర్ ను ఆదేశించారు. కేజీహెచ్ వద్ద పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. ప్రతి కార్మికుడు ఐడీ కార్డు కలిగి ఉండాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని కార్మికులను ఆదేశించారు. ఆఫీషియల్ కాలనీలో క్లాప్ వాహనాన్ని పరిశీలించి, రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా "క్లీన్ ఆంధ్రప్రదేశ్"లో భాగంగా క్లాప్ వాహనాల్ని సమకూర్చారని, వాటిని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత డ్రైవర్లదేనని, పని అయిన వెంటనే వాహనాన్ని కడిగి శుభ్రం చేసుకోవాలని సూచించారు. క్లాప్ వాహనాల డ్రైవర్లు గత రెండు నెలల నుండి జీతాలు రాలేదని తెలియపరచగా వెంటనే విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్ణయించిన సమయానికే వాహనం ఆ ప్రాంతంలో ఉండి చెత్త కలెక్షన్ చేయాలని ఆదేశించారు. అక్కడే ఉన్న కంపోస్టు మిషన్ ను పరిశీలించి గెడ్డలో చెత్త తీసే విధానాన్ని స్వయంగా పరిశీలించారు. కాలనీలో రోడ్డపై అక్కడక్కడ గుంతలు ఉండటం గమనించి వాటికి వెంటనే మరమ్మత్తులు

(మిగతా 2లో)

భీమిలిలో 7 కోట్లతో ఎ. సి. కన్వెన్షన్ హాల్ నిర్మాణం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జీవీఎంసీ పరిధి గొల్లల పాలెం కస్తూరిబా పాఠశాల దగ్గర 2 ఎకరాల్లో ఏడు కోట్లతో నిర్మించే కన్వెన్షన్ సిని హాలుకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి) శనివారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ముత్తం శెట్టి మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం పనులు రెండు నెలల్లో శంకుస్థాపన జరిగి భోగాపురం నుంచి పార్టు వరకు 6 లైన్స్ నిర్మాణంతో భీమిలి దశ మారిపోతుందని అన్నారు. భీమిలి గొల్లల పాలెం లో నిర్మించే కన్వెన్షన్ హాల్ ప్రభుత్వపరంగా ఎక్కడ ఉండదని ఇది పేదల పాలిట వరంగా ఉంటుందని అన్నారు. గీల్ సంస్థ మూడు కోట్లతో హాల్ నిర్మిస్తుందని, జీవీఎంసీ 80 లక్షలతో స్థలం చదును చేస్తుందని, ఇంకా కావలసిన నిధులు ఎన్జీవోస్ సహకారం కోరి ఏడు కోట్లతో ఒక అద్భుతమైన ఏసీ కళ్యాణ మండపం శాశ్వతమైన పని చేపడతామని చెప్పారు. ఎమ్మెల్యే అవంతి లాంటి నాయ కుడు దొరకడం మా అదృష్టమని వైయస్సార్ సిపి నాయకులు మైలవల్లి షణ్ముఖరావు, శిల్లా కరుణాకర్ రెడ్డి, అల్లిపల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, అక్రమాని రామునాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, గంటా నూకరాజు, గుండాస్ మధు నాయుడు, కొండ్రురామ సూరప్పడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కదిరి ఎల్లాజి, శిల్లా పంశ రెడ్డి, ప్రకాష్, వాసుపల్లి ఎల్లాజి రావు, అధికారులు జోనల్ కమిషనర్ వెంకటరమణ, తహసిల్దార్ వేణుగోపాలరావు, ఎ. ఇ.సుమన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అవంతి కస్తూరిబా పాఠశాలను సందర్శించారు.

ఓటర్ ఐడీతో ఆధార్ ఎలా లింక్ చేయాలంటే

అన్ని ముఖ్యమైన పత్రాలతో ఆధార్ కార్డును లింక్ చేయడం ఇప్పుడు తప్పనిసరి చేశారు. మన రేషన్‌కార్డు, పాన్‌కార్డు తదితర అన్ని ముఖ్యమైన పత్రాలతో ఆధార్‌ను అనుసంధానం చేయాలని ఆయా శాఖలు ఇప్పటికే సూచించాయి. ఇదిలా ఉంటే భారత ఎన్నికల సంఘం ఓటర్ ఐడీ లేదా ఓటర్ ఐడీ కార్డుతో ఆధార్ కార్డును లింక్ చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ఇందుకోసం ఎన్నికల సంఘం కూడా ప్రచారం ప్రారంభించింది.

ఫారం 6బి: మన ఓటరు ఐడీకి ఆధార్ కార్డును లింక్ చేయడం ద్వారా ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీని నివారించవచ్చని చెబుతున్నారు. డూప్లికేట్ ఎంట్రీని నివారించడానికి కొత్త ఫారం 6బి జారీ చేశారు. ఒక వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఉన్నట్లయితే లేదా ఒకే నియోజకవర్గంలో రెండుసార్లు నమోదు చేయబడినట్లయితే, దానిని సరిచేయడానికి ఆధార్ లింకింగ్ చేయబడుతుంది.

బిల్లు ఆమోదం.. గతేడాది డిసెంబర్‌లో లోక్‌సభ ఎన్నికల నిబంధనల (సవరణ) బిల్లును ఆమోదించింది. ఈ సవరణ ద్వారా మన ఓటర్ ఐడీతో ఆధార్‌ను లింక్ చేసుకోవచ్చు. కాబట్టి మన ఓటర్ ఐడీకి ఆధార్‌ని ఎలా లింక్ చేయాలో తెలుసుకుందాం..

1.జాతీయ ఓటరు అధికారిక సేవా పోర్టల్ అయిన NVSP.inకి లాగిన్ అవ్వాలి. 2.మీ NVSP భాతాకు లాగిన్ అవ్వాలి 3.సైన్ ఇన్ చేసిన తర్వాత, ఎలక్టోరల్ రోల్‌లో శోధనపై క్లిక్ చేయాలి 4.ఓటర్ ఐడిని సెర్చ్ చేయడానికి మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేయాలి 5.ఆధార్ సమాచారాన్ని పూరించాలి 6.మొబైల్‌ని ఆధార్‌తో లింక్ చేయడానికి ఓటిపి వస్తుంది. 7.ఈ ఓటిపిని నమోదు చేసిన తర్వాత లింక్ పూర్తవుతుంది.

WANTED
ADVERTISEMENT
FRANCHISEES
VISAKHA SAMACHARAM
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important TOWNS & CITIES ALL OVER INDIA.
ACTIVITIES
* Advertisements * Real Estate
* Solar Connections * Event Managements * Matrimony
* Ayurvedic Medicines
* Special Traditional Sweets
* Cultural Events
Investment : Rs/- 2,00,000/-
Attractive Revenue Assured
Interested Persons only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp

(మొదటి పేజీ తరువాయిలు)

స్పీకర్ తనయుని వివాహానికి సీఎం

ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ కె. ధనుంజయ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బాలాజ్ లాడకర్ గారు, జిల్లా ఎస్ పి జి ఆర్ రాధిక గారు తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ యుద్ధానికి భారత్ రెడీ అవుతోందా ?

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నాయి. ఆర్థికంగా దెబ్బతీసేందుకు సైబర్ దాడులు చేసుకుంటున్నాయి. రక్షణ వ్యవస్థలను దెబ్బ తీసుకునేందుకు ఐటి ఆధారంగా పాస్ వర్డులను తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఏటిద్వారా ప్రత్యర్థుల రక్షణ వ్యవస్థల పాస్ వర్డులను తెలుసుకోవటం పాస్ వర్డులను మార్చేయటం ద్వారా సదరు వ్యవస్థలను జామ్ చేసేయటం లాంటి అనేక పద్ధతులను అనుసరిస్తున్నాయి.

ఈ విధానాలను జాగ్రత్తగా గమనిస్తున్న మనదేశం కూడా అలాంటి అత్యుత్తమ వ్యవస్థలను డెవలప్ చేసుకోవాలని డిసైడ్ అయ్యింది. ఇప్పటికే మనకు స్పైలైట్ పేరుతో అలాంటి ఆధునిక వ్యవస్థ ఉంది. అయితే దాన్ని మరింతగా అప్ గ్రేడ్ చేసుకునేందుకు రెడీ అవుతోంది.

పాకిస్థాన్ వైపు దేశాలతో ఉన్న సమస్యలనుండి రక్షించుకునేందుకు స్పైలైట్ వ్యవస్థను అప్ గ్రేడ్ చేసుకుంటోంది. మొత్తానికి యుద్ధంలో ప్రపంచదేశాలు సంప్రదాయపద్ధతులకు స్వస్తిపలికి హైటెక్ బాటపడుతున్నాయి.

శిథిలమవుతున్న ఆలయాలను సందర్శించిన జీయర్ స్వామి

కొలువైనది నర నారాయణులని, ఈ ఆలయం బదరి నారాయణ స్వామి ఆలయం అని, ఇది విశాఖ ప్రాంతానికే ఎంతో ప్రాధాన్యమైనదన్నారు.

అలయాల పునర్వైభవం కోసం అధికారులను సంప్రదిస్తాం: ఆదారి కిషోర్

ఎంతో ప్రాధాన్యత కల్గిన హిందూ దేవాలయాల ఆలనా పాలనా చూడవలసిన దేవాదాయ శాఖా ఏమాత్రం ఏటిపై దృష్టి పెట్టినట్లుగా కనపడడం లేదని, తక్షణం పునర్వైభవం కోసం సంబంధిత అధికారులను సంప్రదిస్తామని ఆదారి కిషోర్ కుమార్ స్వామిజి కి తెలియచేసారు. హిందూ ధర్మ ప్రచారం చేస్తున్న జీయర్ స్వామి వెంట ఆలయాల దర్శనం చేసుకోవడం తమ పూర్వ జన్మ సుకృతమని కిషోర్ తెలిపారు.

నగరంలో పర్యటించిన మున్సిపల్ మంత్రి

చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చిన్న వాల్తేర్ గెడ్డ పక్కన పశువులు ఉండడం గమనించి, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆ పశువులను వెంటనే తరలించాలని, పశువుల యజమానులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని ఆదేశించారు. ఉషోదయ జంక్షన్ లో భూగర్భ మురుగు నీటి రోబోను పరిశీలించారు. చుట్టుపక్కల ఉన్న హోటల్స్ ను పరిశీలించి తిని పడవేసే వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేయాలని నగరం సుందరంగా ఉంచే బాధ్యత మీకు కూడా ఉందని, తిన్న ఆహార పదార్థాలు, ప్లేట్లు దుర్వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉషోదయ జంక్షన్ ప్రాంతంలో నిపసిస్తున్న ఒంటరి మహిళకు పింఛను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరం సుందరీకరణలో భాగంగా వార్డు డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేయాలని మొక్కల విభాగం అధికారి ఎం. దామోదర రావును ఆదేశించారు. నగరంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అనంతరం నగర మేయర్ నగరంలోని పలు ప్రధాన సమస్యలను మంత్రిపర్యుల దృష్టికి తీసుకొచ్చారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, సిసిపి సురేష్, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎల్ జి శాస్త్రి, ఎస్.ఇలు, ఇ.ఇలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర జోన్ యువ సంఘర్షణ యాత్ర

పార్వతిపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర జోన్ యువ సంఘర్షణ యాత్ర మూడవ రోజు భాగంగా కొత్తూరులో ప్రారంభమై పాలకొండ అర్బన్ కాంప్లెక్స్ ప్రాంతంలో బహిరంగంగా మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం యువతను మోసం చేస్తూ ఉద్యోగాల పేరిట కాలయాపన చేస్తున్నటువంటి జగన్ ప్రభుత్వానికి హెచ్చరిస్తూ ప్రతి సంవత్సరం జాబ్ నొటిఫికేషన్ %ద% ప్రభుత్వ కొలువులో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు రిలీజ్ చేసి యువకులను ఆదుకోవాలని మరియు రాష్ట్ర అభివృద్ధి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యువ సంఘర్షణ యాత్ర ప్రముఖ & యువ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు ఉప్పిలి వంశీ గారు,పార్వతీపురం మన్యం జిల్లా బీజేపీ ఇంచార్జ్ కోటగిరి నారాయణ రావు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస్ ,యువ సంఘర్షణ యాత్ర సహప్రముఖ సువరు రాజేష్ దిలీప్ నాయుడు ఉత్తరాంధ్ర యువమోర్చా ఇంచార్జ్ పాటు మహేష్ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ బావిశెట్టి బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ భూమి పూజకు రండి

ముంబై లో టీటీడీ నిర్మించనున్న శ్రీవారి ఆలయ భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్ నాథ్ షిండే , ఉప ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ లను టీటీడీ చైర్మన్ శ్రీ వై సుబ్బారెడ్డి , ఈవో శ్రీ ఎ వి ధర్మారెడ్డి ఆహ్వానించారు .

ఈ మేరకు శనివారం ఉదయం వీరు ముంబైలో సిఎం , డిప్యూటీ సి ఎం లను కలిశారు . వేద పండితులు శ్రీ షిండే ,శ్రీ ఫడ్నవీస్ కు వేద ఆశీర్వచనం చేశారు . చైర్మన్ ,ఈవో శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు . ఆగస్టు 21వ తేదీ భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు . సి ఎం ,డిప్యూటీ సి ఎం ఇద్దరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటామని చెప్పారు .

ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం టీటీడీ కి 10 ఎకరాల భూమి అప్పగించింది . రేమండ్స్ కంపెనీ అధినేత శ్రీ గౌతం సింఘానియా ఈ భూమి లో స్వామి వారి ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన విషయం తెలిసిందే .

రాతపూర్వకంగా తలాక్‌నామా పంపడం చెల్లుబాటు కాదు

తేల్చిచెప్పిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

అమరావతి: నోటి మాటగా మూడుసార్లు తలాక్ చెప్పడం ఇస్లాం చట్ట నిబంధనలకు విరుద్ధమైనప్పుడు, తలాక్‌నామా రూపంలో లిఖితపూర్వకంగా రాసుకున్నా కూడా చెల్లదని, వివాహం రద్దుకాదని హైకోర్టు తేల్చి చెప్పింది. ఏక వాక్యంలో మూడుసార్లు చెప్పే తలాక్‌కు ఎలాంటి గుర్తింపు లేదంది. మూడుసార్లు తలాక్ చెప్పి, దాన్ని రాతపూర్వకంగా పంపడం చెల్లుబాటు కాదని స్పష్టం చేసింది.ఒకవేళ ఇస్లాం చట్ట నిబంధనల ప్రకారం విడాకులు తీసుకోవాలంటే.. భార్య, భర్త ఇద్దరి తరఫు మధ్యవర్తులు వారి మధ్య సయోధ్యకు ప్రయత్నించాలంది. అది సాధ్యం కానప్పుడే సహేతుక కారణాలతో తలాక్ చెప్పాచ్చునని, అలా చెప్పే తలాక్‌ల మధ్య తగిన వ్యవధి ఉండి తీరాలని తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రవివాత్ తిల్హారీ ఇటీవల తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళితే...

తను, తన భర్త వేర్వేరుగా ఉంటున్న నేపథ్యంలో భర్త నుంచి జీవన భృతి ఇప్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పి.గౌస్‌బీ 2004లో పొన్నూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యర్థనను ఆమె భర్త జాన్ సైదా వ్యతిరేకించారు. తాను తలాక్ చెప్పి, దాన్ని రిజిస్టర్ పోస్టులో భార్యకు పంపానని, అయితే అది తిరస్కరణ కారణంతో తిరిగి వచ్చిందని, కాబట్టి జీవన భృతి చెల్లించాల్సిన అవసరం లేదని సైదా వాదించారు.పొన్నూరు కోర్టు సైదా వాదనలను తోసిపుచ్చుతూ గౌస్‌బీ, ఆమె కుమారుడికి నెలకు రూ.8 వేలు జీవన భృతి కింద చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ జాన్ సైదా అప్పీల్ దాఖలు చేశారు. ఈ అప్పీల్‌పై విచారణ జరిపిన గుంటూరు మొదటి అదనపు సెషన్స్ కోర్టు, కుమారుడికి జీవనభృతి చెల్లించాలని, గౌస్‌బీకి అవసరం లేదంటూ తీర్పునిచ్చింది. దీనిని సవాలు

చేస్తూ గౌస్‌బీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ వ్యాజ్యంపై జస్టిస్ రవివాత్ తిల్హారీ విచారణ జరిపి ఇటీవల తీర్పు వెలువరించారు. గౌస్‌బీ, ఆమె కుమారుడికి జీవనభృతి చెల్లించాలంటూ పొన్నూరు కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించారు. భార్యకు మూడుసార్లు తలాక్ చెప్పి, దాన్ని రిజిస్టర్ పోస్టులో పంపి వివాహం రద్దయినట్లు పేర్కొనడాన్ని తప్పుపట్టారు. అలా చేయడం ద్వారా వివాహం రద్దు కాదన్నారు. భార్య, భర్త వేర్వేరుగా ఉంటున్నందున భర్త నుంచి భరణం పొందేందుకు ఆ మహిళ అర్హురాలేనని స్పష్టంచేశారు.

పోర్టు ఆస్పత్రి స్థలాలను ప్రైవేటువారికి కట్టబెట్టడం ఆపాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం పోర్టు ఆధారిత వారు పోర్టులోని బెర్త్‌లను, ఆస్పత్రిని, స్టేడియంను, గ్రౌండ్స్‌ను ఇలా మొత్తం పోర్టు యొక్క స్థలాలన్నింటిని ప్రైవేటు కంపెనీలకు లీజ్ పేరుతో కట్టబెట్టడాన్ని వెంటనే ఆపాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నరసింగరావు డిమాండ్ చేసారు.

ఈ రోజు జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో జిల్లా విస్తృత సమావేశం ఎస్.జ్యోతీశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింగరావు గారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు, ప్రైవేటు కంపెనీలకు అతి చౌకగా కట్టబెడుతుందన్నారు. ఇప్పటికే బ్యాంకులు, ఇన్యూరెన్స్, రైల్వేలు, విమానాశ్రాయాలు, చమురునంస్థలను, రక్షణరంగంతో పాటు 32మంది ప్రాణాత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కునుకూడా ప్రైవేటువరం చేస్తుందన్నారు.

ఇప్పుడు పోర్టులోని బెర్త్‌లన్నింటితో పాటు పోర్టు ఉన్నటువంటి ఆస్పత్రిని, కళావాణి ఆడిటోరియంను, క్రీడాస్థలాలను కళ్యాణమండపాలను, డిసిఎ పాత భవనములను, స్కూల్‌లను లీజ్ పేరుతో అతి చౌకగా ప్రైవేటువారికి ఇవ్వడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేసారు.

పోర్టు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య అవసరాల కోసం 1984లో పోర్టు గోల్డెన్ జుబ్లీ ఆస్పత్రిని పోర్టు యజమాన్యం ఏర్పాటు చేసారు. ఈ ఆస్పత్రి పోర్టు ఉద్యోగులు కుటుంబ సభ్యులు ఆరోగ్యం కాపాడటంలో ఉపితంగా వైద్యం పొందుతున్నారు. పోర్టు ఉద్యోగులను కరోనా సమయంలో కూడా తగు రీతిలో వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యాలను కాపాడిరది. ఇటువంటి ఆస్పత్రిని పిపిపి పద్ధతిలోకి తీసుకువెళ్ళతామని చ్కెర్మన్‌గారు చెప్పడం దుర్మార్గం. ఇంకా ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేసి ఆధునిక వైద్యం అందేలా చేయాలి తప్ప ఈ విధంగా వ్యవహరించడం సరియైనది కాదని పోర్టు కార్మికులకు అన్యాయం చేయవద్దు అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ ప్రకటనలో హితవు పలికారు. పోర్టు ఆస్పత్రిని ప్రైవేటువరం చేస్తే కార్మికులు వారి కుటుంబసభ్యులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, అధ్యక్షులు కె.ఎం. శ్రీనివాస్, పబ్లిక్ సెకార్ కో%--%ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, శ్రామిక మహిళా నాయకురాలు పి.మణి తదితరులు ఈ ప్రైవేటీకరణ చర్యలను ఖండిరచారు.

సచివాలయాల సిబ్బంది ప్రజలకు సేవలందించడంలో ముందుండాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు సేవలు అందించడంలో సచివాలయాల సిబ్బంది ముందుండాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. శనివారం ఆయన 8వ జోన్ పరిధిలో కాకాని నగర్, బాజీ జంక్షన్, బుచ్చిరాజు పాలెం, నుసర్ల కాలనీ సచివాలయలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల హాజరు, మూమెంట్ రిజిస్టర్, డైరీలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయాలను స్థాపించి పౌర సేవలను ప్రజల వద్దకే అందిస్తున్నామని, సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం చేయకుండా ప్రజలు పెట్టుకున్న అర్జీలను సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కార్యదర్శులను హెచ్చరించారు. మీ పరిధిలో ఉన్న ఇళ్ళను నిత్యం పర్యవేక్షించి, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ మొదలైనవి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు దగ్గరగా వుండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పై అధికారులంకు నివేదించాలని సూచించారు. సేవలకు సంబంధించిన చార్జీలు తెలుగు, ఇంగ్లీష్ బాషలలో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజల మీ వద్దకు వచ్చినప్పుడు ఎంత పని ఒత్తిడి వున్నా వారిపై చిరాకు పడరదని, వారికి ప్రేమతో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

పార్వతిపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మలేరియా, డెంగ్యూ, సీజనల్ జ్వరాల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జ్వరాల తీవ్రతపై కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖాధికారులు, డాక్టర్లతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం కంటే జ్వరాల కేసులు రెట్టింపు కావడం వలన వాటిని నియంత్రించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మొదట దశ స్ప్రేయింగు జరిగిన తిరుపై అసంతృప్తి వ్యక్తంచేసారు. స్ప్రేయింగు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పాచిపెంట, జి.ఎన్.పేట, కూనేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎక్కువ కేసులున్నాయని, వాటి పరిధిలో మరల స్ప్రేయింగు చేయాలని ఆదేశించారు. స్ప్రేయింగులో వైద్య ఆరోగ్యశాఖతో పాటు, పంచాయతీరాజ్, డి.ఆర్.డి.ఎ., తదితర సంబంధిత శాఖలు కూడా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సిబ్బంది భాధ్యతగా పని చేయాలని, జ్వరాల తీవ్రత పెరిగితే జిల్లాకు చెడ్డపేరు వస్తుందని, జ్వరాలపై వచ్చే వార్తలపై వెంటనే స్పందించి, నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ప్రజలు దోమ తెరలను వాడే విధంగా ప్రోత్సహించాలని, వారికి అవగాహన కల్పించాలన్నారు. కళాజాత ద్వారా దోమలు నియంత్రణ, సీజనల్ జ్వరాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి. జగన్నాథరావు , జిల్లా అసువక్రుల సమన్వయ అధికారి బి. వాగ్దేవి, జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, వైద్యాధికారులు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

పంచాంగం

ఆదివారం 7-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : శు. దశమి రా. 11.47
నక్షత్రం : అనూరాధ సా. 04.25 వ.
వర్జ్యం : రా. 09.35 ల 11.03 వ.

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

ఎట్టకేలకు విధి దీపాలు వేశారు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస, ఆదర్శనగర్ లో రోడ్డు మధ్యలో రహదారికి అడ్డంగా ఉన్న స్తంభాలు తొలగించి విద్యుత్తు స్థంబాలకు అమర్చబడి ఉన్న ఏధి దీపాలను విద్యుత్తు సిబ్బంది వారు తొలగించారని ఏది దీపాలు అమర్చమని దీనిపై బీజేపీ పార్టీ 1,2 వార్డుల అధ్యక్షురాలు శిరపు రామలక్ష్మి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇది జరిగి నేటికీ 10 రోజులు గడిచినా ఇంత వరకు విద్యుత్ స్థంబాలకు ఎటువంటి ఏధి దీపాలు అమర్చబడలేదని స్పందనలో కూడా బీజేపీ నాయకులతో కలిసి జోనల్ కమీషనర్ కి వినతిపత్రం అందజేశారు. జోనల్ కమిషనర్ వెంకటరమణ స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వగా శనివారం ఏది దీపాలు ఏర్పాటు చేశారు. ఇందుకు గానూ అధికారులకు మరియు బీజేపీ 1,2 వార్డుల అధ్యక్షులు రామలక్ష్మి కి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేసారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన విశాఖ నగర మేయర్ దంపతులు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం తనయుని వివాహానికి విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా శనివారం శ్రీకాకుళం లో జరిగే పెండ్లి వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించామని తెలిపారు.

ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలని నిరసన



పార్వతిపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ఆస్పత్రి రహదారిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ మురళి మోహన్ రావు మాట్లాడుతూ ఆగస్టు నెల ఆరో తేదీ వచ్చినప్పటికీ కూడా జీతాలు చెల్లించడం అన్యాయమన్నారు. జీతాలు ఇంతవరకూ ప్రభుత్వం చెల్లించకపోవడంతో బ్యాంకుల్లో లో అప్పులు అబ్బులు తెచ్చుకున్న ఉద్యోగులకు ఈఎంఐ చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. అలా చెల్లించకపోవడం వల్ల సుమారు వెయ్యి రూపాయల వరకు అపరాధ రుసుము చెల్లించవలసి వస్తుంది అన్నారు. జీతాలు ఒకటో తారీకు చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యగా పరిగణించబడుతుంది అన్నారు. ప్రత్రాత ఉద్యోగులు జీతాలు చెల్లించకపోవడంతో ఆరోగ్య సమస్యలు కొనుగోలు చేయాల్సిన నగదు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఉద్యోగులు దాచుకున్న ఏఎఫ్, ఏపీ జి ఎల్ ఐ లోన్లు వాడుకునే ప్రభుత్వంతో చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు చెల్లించకపోవడంతో ఉద్యోగస్థులు యొక్క పిల్లలు ఎడ్యుకేషన్, ఆరోగ్య సమస్యలు, సర్వ యొక్క మెయింటెనెన్స్ యొక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పట్టించుకుని ఒకటో తేదీన జీతాలు పడేటట్లు, ప్రభుత్వం వాడుకున్న జిపిఎఫ్ మొత్తాన్ని వెంటనే చెల్లించాలన్నారు. లేనియెడల ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. లో ఉపాధ్యాయ ఉద్యోగులు యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 7-8-2022

పాఠం

ఒక దారుణమైన సంఘటన మీలో ఎవరికైనా గుర్తుందా?

8 ఏళ్ల క్రితం హైదరాబాద్ VNR విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన దాదాపుగా 46 మంది విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్ కోసం హిమాచల్ ప్రదేశ్ కు వెళ్లారు..

అక్కడ 8-06-2014 సాయంత్రం 5:30 గంటలకు బియాస్ నదీ తీరాన ఫోటోలు తీసుకుందామని వెళ్లారు..

అప్పుడు నదిలో నీళ్లు లేవు. కేవలం రాళ్లు మాత్రమే ఉన్నాయి.

ఆ నది ప్రవహించే చోటున మధ్యలో ఒక పెద్ద బండరాయి వీళ్ళను ఆకర్షించింది. దానిపై నిలబడి, ఫోటోలు దిగుదామని వెళ్లారు.

సరిగ్గా 6 గంటల సమయంలో ఒక సైరన్ మ్రోగింది.. అదేంటో వీళ్లకు అర్థం కాలేదు..

వీళ్ళున్న ప్రాంతానికి ముందు ఓ dam గేట్లు ఎత్తివేసి, నదీ జలాలను విడుదల చేశారు.. ఆ నదీ ప్రవాహం వీళ్ళ వైపుగా రావడాన్ని ఒడ్డున ఉన్న కొందరు చూశారు.. వీళ్ళను alert చెయ్యడానికి కేకలు వేశారు.. కానీ, వీళ్ళు పట్టించుకోలేదు.. ఆ నీళ్ళ మధ్యన నిలబడి, ఫోటోలు దిగుతూ enjoy చేస్తున్నారు.. (వాళ్ళ చివరి ఫోటోలు అవే)

అంతలో నీటి మట్టం స్థాయి అంతకంతకూ పెరుగుతూ వచ్చింది.. ఒడ్డుకు దగ్గరలో ఉన్న ఇద్దరు అమ్మాయిలు చిన్నగా వచ్చేశారు.. అందులో ఒక అమ్మాయి తన చెప్పులు బండ మీద మర్చిపోయాను అని చెప్పుల కోసం మళ్ళీ నది మధ్యలోకి వెళ్లి పోయింది..

ఉన్నట్లుండి, నది ఉధృతంగా ప్రవహించడం మొదలుపెట్టింది. నీటి మట్టం ఎత్తు దాదాపుగా 5 అడుగుల వరకూ చేరుకుంది..

రాళ్ళ మీద నిలుచున్న విద్యార్థులు నిస్తేజంగా నిలబడిపోయారు..

అందరూ చూస్తుండగానే నీటి ప్రవాహంలో కళ్లెదుటే కొట్టుకుపోయారు..

తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చారు..

ఇక్కడ మనం గమనించవలసింది, vijeta college లాంటి top collegeలో చదివిన వీళ్లకు,

ప్రకృతి ఎంత శక్తివంతమైనది అని తెలియకపోవడం.. వీళ్ళలో ఎవరికీ ఈత రాకపోవడం.. "చెప్పుల" కోసం ప్రాణాలను పోగొట్టుకోవడం..

చదువుకున్నవారిలో, ఎందరు పిల్లలకు ఈత వచ్చు?

ఈత అని మాత్రమే కాదు,

ఉన్నట్లుండి మీ ఇంట్లో electrical short circuit ఏర్పడితే, ఏమి చెయ్యాలి అన్నది ఎందరు పిల్లలకు తెలుసు?

ఎవరైనా పెద్దలకు heart attack, ఊపిరి ఆడకపోవడం, చెయ్యి తెగితే, రక్తం ధారగా కారుతున్నపుడు ఏమి చెయ్యాలి అన్నది ఎందరు పిల్లలకు తెలుసు?

కనీసం FIRST AID ఎలా చేయాలో తెలుసా?

పిల్లలకు మనం నేర్పిస్తున్నది ఏమిటో తెలుసా?

చదువు, చదువు, చదువు, మార్కులు, ర్యాంకులు, engineering, medicine, GRE, G-MAT, IELTS, TOEFL, US, UK.. డాలర్లు..

వాళ్ళను shopping malls లో branded dresses వేసుకోమనడం, Reebok, Nike shoes కొనివ్వడం, పిజ్జాలు, బర్గర్లు, చికెన్ టిక్కా ముక్కలు, బిర్యానీలు...ఇవి మాత్రమే కాదు..

ప్రకృతి అందాలే కాదు, ప్రకృతి కన్నెరజేస్తే, ఎలా ఉంటుందో చూపించాలి..

రాజ్యాంగం లోని మన హక్కుల గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించాలి..

ఎదుటి వాడు దాడి చేస్తే రక్షించుకోవడం నేర్పించాలి..

సమాజంలో ఉన్న అన్ని రకాల మనుషులతో సమయస్ఫూర్తిగా మెలగడం అలవాటు చెయ్యాలి....

అప్పుడే వాళ్ళకి మంచి , చెడు గురించి అవగాహన వస్తుంది..

అన్నింటికంటే ముందు "common sense" ఇంగిత జ్ఞానము అనేది లేకుండా పిల్లలను పెంచుతున్నాం... దాన్ని నేర్పకుండా.. చదువుకో, మార్కులు తెచ్చుకో, ర్యాంకులు సంపాదించు.. అంటూ ఒక యంత్రంలా తయారు చేస్తే,

ఇదుగో.. ఫలితాలు.. ఇలాగే ఉంటాయి..... గమనించండి. ఆలోచించండి. ఈ దిశగా కూడా ప్రయత్నం చేయండి.

కొంతమందికి అయినా అవగాహన కల్పించి మన విద్యార్థుల విలువైన జీవితాలను కాపాడుకునే ప్రయత్నం చేద్దాం.

కురుస బొజ్జయ్యకి ఘన నివాళులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతా రామరాజు జిల్లా, పాడేరు :బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు తండ్రి పూర్వ గిరిజన మోర్చా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కురుస బొజ్జయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఈ రోజు కొత్త పాడేరు లో వారి స్వగృహం వద్ద వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, అనంతరం గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడా కృష్ణ రావు, సీనియర్ నాయకులు కురుస రాజారావు, పెనుమాక రవికుమార్ మాట్లాడుతూ మొదటి నుంచి మన్యం ప్రాంతం లో బీజేపీ పార్టీ కోసం, బీజేపీ జెండా కోసం అహరహం శ్రమించారాని, జాతీయ భావాలు గల బీజేపీ పార్టీ ని అల్లూరి జిల్లా బలోపేతం చెయ్యటం కోసం వారి కృషి మరువలేనిది అన్నారు, నేడు మన్యం లో బీజేపీ ఈ స్థాయిలో బలోపేతం కావడానికి కారణం వారే అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేశ్వర రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, కె అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంలో వెలసిన శ్రీ సంతోషిమాత అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణమాస ఉత్సవములు శ్రావణ శుక్రవారం సందర్భంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనకాపల్లి వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ అమ్మవారు ఈ ప్రాంతంలో వెలసి గత 48 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల పూజలు అందుకుంటూ కృపా కటాక్ష వీక్షణాలను ప్రజాలందిరిపై ప్రసరిస్తున్నారని అన్నారు. ఈ శ్రావణ మాస ఉత్సవములు ఈ శ్రావణ మాసం మూడు వారాలు ఘనంగా జరుగుతాయన్నారు. సంతోషిమాత మహిళా మండలి ద్వారా అమ్మవారికి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు జరుగుతాయని తెలియజేశారు. ప్రజలందరూ కూడా అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దాడి ఈశ్వరరావు విల్లూరి ప్రసాద్ సాలారపు సూరప్పారావు వెంకట్రావు పెతకంశెట్టి గోపి ,పేతకం శెట్టి శ్రీనివాసరావు కొణతాల గోవింద పెంటకోట రాధ తదితరు పాల్గొన్నారు.

వరలక్ష్మి దేవి వ్రతాలు సందర్భంగా వివిధ అలంకరణలలో దర్శనమిచ్చిన అమ్మవార్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతం పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలలో అమ్మవార్లను వివిధ రూపాలలో అలంకరించారు. స్థానిక శతకం పట్టు వద్దనున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారిని వరలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చేలా అలంకరణ చేశారు. అలాగే శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ధనలక్ష్మి దేవిగా కొన్నీ నోట్లతో అలంకరించారు. స్థానిక గవరపాలెం సంతోషిమాత ఆలయంలో అమ్మవారిని పూలతో అలంకరించారు. వరలక్ష్మి దేవి వ్రతం సందర్భంగా

మహిళా భక్తులు ఇళ్లలో వరలక్ష్మీదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పళ్ళు పిండి వంటలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం పట్టణంలోని ఆలయాల్లోనున్న అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వహకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

వాయునందన రావుకు నూతన బాధ్యతలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు జిల్లా ధార్మిక విభాగం కన్వీనర్ సత్తరవు వాయునందనరావు మాట్లాడుతూ మనకి స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆజాదికా మహోత్సవ్ భాగంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు మన ఇళ్లపై జాతీయ జెండా ఎగరేద్దాం త్రివర్ణ పతాకాన్ని గౌరవించుకుందాం అంతేకాదు ఈ త్రివర్ణపతాకం మన దగ్గర్లో ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి అంతేకాదు ప్రపంచ దేశాలకు భారత దేశం అంటే ఏమిటో చాటిచెప్పిన నరేంద్ర మోదీజి ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరిగింది. ఇవన్నీ కూడా దేశ ప్రజలు తూచా తప్పకుండా చేశారు చేస్తున్నారు అదేవిధంగా ఈ బాధ్యత కూడా అందరూ దిగ్విజయంగా పూర్తి చేస్తారని మనసారా కోరుకుంటూ ఈ కార్యక్రమాము లో భాగంగా రాష్ట్ర పార్టీ, విశాఖపట్నం జిల్లా కన్వీనర్ గా పాలిమేర శ్రీనివాసరావు నికో-కన్వీనర్‌గా సత్తరవు వాయునందన రావుకి ఈ బాధ్యతలు అప్పగించిందుకు విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ పి.వి.యన్.మాధవ్ (ఎమ్. ఎల్. ఎ.), పార్టీ పెద్దలు అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

భీమిలి పెద్ద బజారులో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): హెచ్. సి. జి. క్యాన్సర్ కేర్ వారిచే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం హిందూ ధర్మ పరిరక్షణ సమితి మరియు మత్స్యకార నాయకుల సంయుక్తంగా భీమిలి ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం వేదికపై నిర్వహించడమైనది. డాక్టర్లు 70 మందికి తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అందులో ఇద్దరికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లుగా డాక్టర్లు అనుమానం వ్యక్తం చేశారు. తదుపరి వారు చెకప్ కి వచ్చినట్లయితే వారికి వికిత్స అందిస్తామని చెప్పియున్నారు. ఈ యొక్క కార్యక్రమం హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ సాయి ప్రతాప్, యు .సురేష్, హెచ్. సి. జి. క్యాన్సర్ కేర్ ఎగ్జిక్యూటివ్, కె. రాజు ,టి .సంగీత నర్సింగ్ స్టాఫ్ వైద్య సేవలు అందించారు. ఏరికి మైలపల్లి షణ్ముఖరావు , మత్స్యకార నాయకులు 3 వ వార్డు వైఎస్ఆర్‌సి అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, వాసుపల్లి ఎల్లాజి రావు అందరూ దుస్సాలువ తో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి సూర్య ప్రకాష్ ,బోర నాగరాజు , వాడమొదుల జగ్గారావు,బుత్తల ప్రతాప్, గేదెల సత్యనారాయణ, రాకోతు నర్సింగ్, దండు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

79వ వార్డు లో ఆగని అనధికార నిర్మాణాలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79వ వార్డు దేశప్రాయిపాలెంలో ఆగని అనధికార నిర్మాణాలు జోరందుకున్నాయి. సచివాలయం ప్లానింగ్ సెక్రటరీకి అనేక సార్లు స్థానికులు పిర్యాదు చేసినా ఆగని నిర్మాణాలు. చివరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి కి స్థానికులు పిర్యాదు చేసినా అటు వైపు చూడకపోవడం విశేషం అని అంటున్నారు. దీంతో బాలాక్కు, దాబా ఎదురుగా ఒక భవనం, పోలమాంబ గుడి వెనుక మరొక భవనం స్లాబుకు సిద్ధం అవుతున్నట్లు తెలుసుతుంది. ఆదివారం అధికారులకు సెలవు కావటం తో గుట్టు చప్పుడుగా పని పూర్తి చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన సంఘం జెండా ఆవిష్కరణ

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రసారం భాగంగా ఆగస్టు 1 నుంచి 9 వరకు గిరిజన సంఘం గ్రామ ప్రసారం సందర్భంగా అరకువేలి మండలం మాదల పంచాయితీ చిట్టంగోంది పాలమనువలస మెదరసోల మోదల్ కొలనీ గ్రామంలో గిరిజన సంఘం జెండా ఆవిష్కరణచేసి ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది గిరిజన చట్టాల హక్కులు రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తెస్తున్న అటవీ పర్యావరణ పరిరక్షణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలి జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలి పిఏటీజి లకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలి గిరిజన ప్రాంతంలో వైద్య రంగాన్ని అందుబాటులో తీసుకురావాలి గిరిజన గ్రామాల్లో మంచినీరు సిసి రోడ్డు డ్రైనేజి రోడ్డు సదుపాయం కల్పించాలి మాదల పంచాయతీ మోదల్ కొలనీ గ్రామంలో విద్యుత్ సదుపాయాలు కల్పించాలి ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున గిరిజన చట్టాలు హక్కులు ప్రతిష్ఠంగా అమలు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి ప్రకటన చేయాలని డిమాండ్ చేయడం జరిగింది గిరిజన సంఘం మండల కార్యదర్శి, పి రామన్న, గిరిజన సంఘం పంచాయతీ నాయకులు, జి చందు, కిల్లోరాంబాబు ,మర్రి కామేష్ ,నిమ్మెలి బాన్కురావు, కిల్లో అప్పన్న ,కిల్లో రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద బిసీ హక్కుల సాధనకై దీక్ష

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): జాతీయ బిసి సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యం లో రాజధాని ఢిల్లి లో జంతర్ మంతర్ వద్ద బి సి హక్కుల సాధనకై భారి ఎత్తున 26 జిల్లాల యాదవ పెద్దలు, బి సి నాయకులు , మహిళలు పాల్గొని నిరసన దీక్ష చేసారు. దీనికి ముఖ్య అతిధిగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరయ్యారు .ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ జాతీయా బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగలరావు యాదవ్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ బి సి జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరి డా. నమ్మి అప్పలరాజు యాదవ్, కాయిత వెంకటరమణ యాదవ్ శ్రీకాకుళం, గొలగాని రమేష్ యాదవ్ విజయనగరం రామకృష్ణ యాదవ్ విశాఖపట్నం తదితరులు వెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.బి సి లకు 50% రిజర్వేషన్ కల్పించాలి. ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.ఉద్యోగులకు ప్రమోషన్ లో 40% రిజర్వేషన్ కల్పించాలి.జనగణన జరిపించాలి అలా పలు అంశాలపై నిరసన ఆగష్టు 2,3 తారీఖులో నిరసన దీక్ష చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. డా.నమ్మి అప్పలరాజు యాదవ్ ,సమాజ్వాది పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ ,నేషనల్ బీసీ వెల్ఫేర్ సొసైటి AP స్టేట్ సెక్రెటరీ ,అనకాపల్లి పార్లమెంటరీ నియోజక వర్గ అభ్యర్థి.

గ్రామ / వార్డు వాలంటీర్లే రాష్ట్ర అభివృద్ధికి పట్టుకొమ్మలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు, ప్రజలందరి అభిమానపాత్రులు అయిన వైఎస్ జగన్మోహన రెడ్డి మానసపుత్రికగా ఆవిర్భవించిన గ్రామ వార్డు, వలంటీర్ వ్యవస్థ వైపు నేడు దేశమంతా చూస్తూ తమతమ రాష్ట్రాలలో కూడా ఈ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలకు ప్రభుత్వాలు మరింత చేరువకావటానికి ప్రయత్నిస్తున్నాయని దీనినిబట్టి ఈ వలంటీర్ వ్యవస్థ వల్ల ప్రజలకు ఏ స్థాయిలో మేలు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా పనిచేస్తున్న ఈ వ్యవస్థ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందని, ఈ వ్యవస్థలో పనిచేస్తున్న వలంటీర్లు అభినందనీయులు అని జీవీఎంసీ నాలుగో వార్డు వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు పాల రమణా రెడ్డి అన్నారు. స్థానిక వార్డులోని కాపులుప్పాడ గ్రామ సచివాలయంలో జరిగిన వలంటీర్లు సమావేశంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన అయన గ్రామ / వార్డు వలంటీర్ల సేవలను కొనియాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య లంచాలకు తావు లేకుండా నేరుగా ప్రజలతో సత్సంబంధాలు కలిగివుండి ప్రజాసేవానికి ఎన్నో సేవలందిస్తున్న వలంటీర్లు తమ బాధ్యతలను అవిశ్రాంతంగా నిర్వర్తిస్తూ మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తున్నారని ఈ వలంటీర్ వ్యవస్థ ఇంకా దినదిన ప్రవర్ధమానం కావాలని ఆకాంక్షించారు. ఇదే కోవలోకి చెందిన గ్రామసచివాలయ వ్యవస్థ గురించి అయన ప్రసంగిస్తూ ప్రజలకు విస్తృతమైన సేవలను అందించడం కోసం వారికి అత్యంత చేరువలోనే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్నిప్రజలకు అందుబాటులోనికి తెచ్చి తద్వారా అన్ని సేవలను ప్రజలకు అందిస్తున్న సచివాలయవ్యవస్థ అందులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల సేవలు సదా చిరస్మరణీయని అన్నారు. ఈ సమావేశంలో పాల రమణారెడ్డితో పాటు స్థానిక వైసీపీ నాయకులు ఏంబ్రెడ్డి విష్ణును రెడ్డి గుడ్ల సోని పాల నాయుడు మాజీ సర్పంచ్ ఎరుసు అప్పలకొండ, కోడిబోయిన రమణ, v జీవీఎంసీ కమిషనర్ లక్ష్మిషా స్థానిక సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీరామాయణం

ఇంద్రజిత్ మరణించాడన్న వార్త విన్న రావణుడు కూర్చున్న తల్పం మీదనుండి కిందపడి దీర్ఘమూర్ఛని పొందాడు. తరువాత ఆయన అన్నాడు " నా కుమారుడు ఇంద్రజిత్ ఎవరి చేత సంహరింపబడినవాడు, ఇవ్వాళ ఇంత దారుణంగా మరణించాడు. ఇంక నాకీ జీవితం ఎందుకు. అసలు ఇన్ని ఉపద్రవాలకి కారణం అయిన సీతని సంహరించేస్తను " అని ఒక పెద్ద కత్తి పట్టుకుని బయలుదేరాడు. ఆగ్రహంతో తన వైపుకి వస్తున్న రావణుడిని చూసి సీతమ్మ ఒణికిపోయింది. రావణుడు సీతమ్మని చంపుదామనుకునేసరికి మహాపార్శుడు అక్కడికి వచ్చి అన్నాడు " ఇంత బతుకు బతికి, ఇంత చదువు చదివి, ఇంతమందిని చచ్చిపోయాక ఒక ఆడదాన్ని కూడా రావణుడు చంపాడన్న అపకీర్తిని మూటకట్టుకుంటావ రావణా, నువ్వు మగాడివైతే యుద్ధం చేసి రాముడిని చంపు, అంతేకాని ఆడదానిమీద ఎందుకు నీ ప్రతాపం " అన్నాడు.

అప్పుడు రావణుడు " రేపు అమావాస్య, రేపు రాముడితో యుద్ధం చేస్తను " అని అంతఃపురానికి వచ్చేశాడు.

మరువాడు రావణుడు విరూపాక్షుడు, మహోదరుడు, మహాపార్శుడు మొదలైన రాక్షస వీరులతో యుద్ధానికి వచ్చాడు

ఆ యుద్ధంలో విరూపాక్షుడిని, మహోదరుడిని సంగ్రీవుడు చంపాడు, మహాపార్శుడిని అంగదుడు చంపాడు.

అప్పుడు రాముడు మండలాకారంగా తన ధనుస్సుని పట్టుకొని బాణాలు వేస్తుంటే, లోపలినుంచి కోరికలు పుట్టిస్తున్న జీవాత్మ లిలా కనపడగే, అలా బాణపు దెబ్బలు తగులుతున్నాయి, ఏనుగుల తొండాలు తెగిపోతున్నాయి, గుర్రాలు కాళ్ళు తెగి పడిపోతున్నాయి, లక్షల రాక్షస సైన్యం పడిపోయింది కాని రాముడు మాత్రం కనపడడం లేదు. ఆ సమయంలో రాముడు అగ్ని చక్రం తిరిగినట్టు తిరుగుతూ, మండలాకారంగా(వృత్తాకారంలో) ధనుస్సుని పట్టుకుని తిరుగుతూ కొన్ని కోట్ల రాక్షసులని కొట్టాడు.

తన ఇంటి గుట్టుని రాముడికి చెప్పి ఇంతమంది రాక్షసుల మరణానికి కారణమైనవాడు ఆ విభీషణుడు ' అనుకొని, రావణుడు శక్తి అనే అస్త్రాన్ని విభీషణుడి మీదకి ప్రయోగించబోతుండగా, లక్ష్మణుడు బాణములతో అయన చేతిని కొట్టాడు. ఆగ్రహించిన రావణుడు ఆ శక్తిని లక్ష్మణుడి మీద ప్రయోగించాడు, అప్పుడా శక్తి లక్ష్మణుడి వక్షస్థలం నుండి దూసుకుపోయింది. వెంటనే ఆయన మూర్ఛపోయి కిందపడిపోయాడు. అప్పుడు హనుమంతుడు లక్ష్మణుడిని ఎత్తి తీసుకెళ్ళి రాముడి దెగ్గర పెట్టాడు.

అప్పుడు రాముడన్నాడు " నా చేతిలోనుంచి ధనుస్సు జారిపోతోంది, మంత్రములు జ్ఞపకానికి రావడం లేదు. ఏ దేశానికి వెళ్ళినా భార్య దొరుకుతుంది, ఏ దేశానికి వెళ్ళినా బంధువులు దొరుకుతారు, కాని తోడపుట్టినవాడు మాత్రం జీవితంలో ఒక్కసారే వస్తాడు " అని బాధపడ్డాడు.

అప్పుడు హనుమంతుడు " రామ! నువ్వు బెంగపెట్టుకోకు, లక్ష్మణుడిని ఎలా బతికించుకోవాలో నాకు తెలుసు " అని మళ్ళీ ఆకాశంలోకి ఎగిరి, హిమాలయ పర్వతాలని చేరుకొని అక్కడున్న ఓషధ పర్వతాన్ని తీసుకొచ్చాడు. అప్పుడు సుషేణుడు ఆ ఓషధులని లక్ష్మణుడి ముక్కులో పిండాడు, ఆ ఓషధుల వాసన తగలగానే లక్ష్మణుడు మళ్ళీ పైకి లేచాడు.

" ఇంక నేను యుద్ధం చేస్తను ఈ రావణుడితో " అని రాముడు ముందుకి బయలుదేరాడు. ఆ సమయంలో ఆ యుద్ధాన్ని ఆకాశంలో నుండి చూస్తున్న దేవతలు ' దుర్మార్గుడు, దుష్టుడు అయిన రావణుడు రథంలో ఉంది యుద్ధం చేస్తున్నాడు, మహానుభావుడైన రాముడు భూమి మీద నుండి యుద్ధం చేస్తున్నాడు ' అని అనుకున్నారు. అప్పుడు ఇంద్రుడు తన సారథి అయిన మాతలిని రాముడికి సహాయం చెయ్యమని చెప్పి తన రథం ఇచ్చి పంపించాడు.

అప్పుడా మాతలి రాముడితో అన్నాడు " రామ! ఇంద్రుడు ఈ రథాన్ని పంపించాడు. దీనికి ఆకుపచ్చని గుర్రాలు కట్టి ఉంటాయి. పూర్తిగా కాల్చిన బంగారంతో ఈ రథం నిర్మింపబడినది. ఇందులో అక్షయబాణ తూణీరాలు, ఇంద్రుడు పట్టుకునే గొప్ప ధనుస్సు ఉన్నాయి. మీరు ఈ రథాన్ని ఎక్కండి, నేను మీకు సారథ్యం చేస్తాను. శ్రీ మహావిష్ణువని గురుడుడు పహించినట్టు నేను మీకు సారథ్యం చేస్తాను. మీకు ఇవ్వమని చెప్పి ఇంద్రుడు ఈ శక్తి అనే ఆయుధాన్ని ఇచ్చాడు, మీరు దీన్ని స్వీకరించండి " అన్నాడు.

రాముడు ఆ రథానికి నమస్కరించి దానిలోకి ఎక్కాడు. అప్పుడు రాముడికి రావణుడికి చండప్రచండమైన యుద్ధం జెరిగింది. రాముడి బాణాల వేగాన్ని తట్టుకోలేక ఆ రావణుడు వెనక్కి వెళ్ళాడు. వాళ్ళిద్దరికీ యుద్ధం జరుగుతుండగా ఆకాశం అంతా బిళికిగా అయిపోయింది. పగటి వేళలో వాళ్ళిద్దరి బాణ పరంపర ఆకాశాన్ని కప్పేసింది. అప్పుడు రాముడన్నాడు " ఇంక మీరెవ్వరు యుద్ధం చెయ్యకండి, అలా నిలబడి చూడండి. రావణుడో రాముడో తేలిపోవాలి " అన్నాడు.

అటువంటి రాక్షసులు, ఇటువంటి వానరులు నిలబడిపోయి రామ-రావణ యుద్ధాన్ని చూస్తున్నాయి. రావణుడు 20 చేతులతో అయిదారాలని రాముడి మీదకి ప్రయోగిస్తున్నాడు. ఆ సమయంలో రావణుడు శక్తి అనే అస్త్రాని రాముడి మీదకి విడిచిపెట్టాడు. అప్పుడు రాముడనుకున్నాడు ' ఈ రథం ఎక్కాక, లక్ష్మణుడు బతికాక, నాకు విపరీతమైన ఆనందం కలుగుతోంది. అన్ని అస్త్ర-సస్త్రాలు నాకు జ్ఞపకానికి వస్తున్నాయి. ఉత్సాహం పొటమరిస్తోంది ' అనుకొని, ఇంద్రుడు ఇచ్చిన శక్తిని ప్రయోగించాడు. ఇద్దరి యొక్క శక్తులు ఆకాశంలో కొట్టుకొని నిర్వీర్యం అయ్యి కిందపడిపోయాయి. ఆ తరువాత రాముడు వేసిన బాణాలని రావణుడు తట్టుకోలేకపోయాడు, ఆయన చేతిలోని ధనుస్సు విరిగిపోయింది. అటువంటి సమయంలో రావణుడి సారథి అయిన రథాన్ని యుద్ధభూమి నుండి దూరంగా తీసుకెళ్ళిపోయాడు. అప్పుడు రావణుడు ఆ సారథితో " ఛి సిడుడ! నా జీవితంలో లేదు ఇటువంటి అప్రతిష్ట. యుద్ధభూమిలో ఉండగా నా తలలు తెగిపోయినా పరవాలేదు, కాని నువ్వు రథాన్ని దాటుకు తీసుకొచ్చి దాచావు. నువ్వు శత్రువుల దెగ్గర లంచం తీసుకున్నావు కనుకనే ఇలాంటి పని చేశావు, నిజం చెప్పు? " అన్నాడు.

అప్పుడా సారథి " మీ దగ్గర ఇంత కాలం నేని చేశాను. ఇప్పుడు ఒకరి దగ్గర లంచం తీసుకొని మిమ్మల్ని అవమానించవలసిన అగత్యం నాకు లేదు. నేను శాస్త్రం తెలియనివాడిని కాదు, మర్యాద తెలియనివాడిని కాదు, రథికుడు రథంలో ఉండగా ఎలా నడపాలో తెలియని ప్రజ్ఞుడిని కాదు. నేను ఎంతో కాలంగా మీ ఉప్పు తిన్నాను, మీయందు కృతజ్ఞుడిని ఉన్నాను. ద్వంద యుద్ధం జరుగుతున్నప్పుడు సమయోచితంగా అవసరాన్ని బట్టి రథాన్ని దగ్గరికి తీసుకెళ్ళాలి, దూరంగా కూడా తీసుకెళ్ళాలి, గుర్రాలు అలసిపోతున్నాయేమో చూసుకోవాలి. రాముడి బాణపు వేడి చేత గుర్రాలు కోపించేయగలవు, తిరిగి ఆయుధాన్ని ప్రయోగించలేని సీరస స్థితిని మీరు పొందుతున్నారు. అప్పుడు రథికుడిని రక్షించుకోవలసిన బాధ్యత సారథికి ఉంది, అందుకని నేను రథాన్ని వెనక్కి తెన్నాను. అంతేకాని ఒకరి దెగ్గర లంచం తీసుకొని మిమ్మల్ని తేలపనిన అవసరం నాకు లేదు, మీ సేవలో ధన్యుడను అవ్వడానికి నీతికి కట్టుబడిన సారథిని నేను " అన్నాడు.

అప్పుడు రావణుడు " నేను నిన్ను ఎన్ని మాటలు అన్నసూర సారథి. నువ్వు ఉత్తమ సేవకుడివి " అని చెప్పి, తన చేతికున్న స్వర్ణ కంకణాన్ని తీసి సారథికి ఇచ్చాడు.

ఆ సమయంలోనే లంకా పట్టణంలో ఉన్న ప్రజలు ఒకరితో ఒకరు " ఆ శూర్పణఖ జుట్టు తెల్లబడిపోయి వృద్ధురాలు అయిపోయింది, ఒళ్ళు ముడతలు పడిపోయింది, భయంకరమైన, వికృతమైన స్వరూపంతో ఉంటుంది, జారిపోయిన కడుపు ఉన్నది, కఠినమైన మాట కలిగినటువంటిది. అటువంటి శూర్పణఖ మన్మథుడితో సమానమైన ఆకృతి కలిగినవాడిని, అంత మధురముగా మాట్లాడగలిగినవాడిని, అటువంటి శొందర్య రాశిని, చక్కటి నడువడి కలిగినవాడిని, సర్వకాలములయందు ధర్మమును అనుష్ఠించేవాడు అయిన రాముడిని ఏ ముఖం పెట్టుకొని కామించింది? రాముడిని పొందాలన్న కోరిక ఎలా కలిగింది? ఆ రాముడు వైముఖ్యాన్ని ప్రదర్శిస్తే, కడుపులో కక్ష పెంచుకుని సీతాపహరణానికి దారితీసేటట్టుగా రావణుడి మనస్సు వ్యగ్రత పొందేటట్టుగా ఎలా మాట్లడగలిగింది? రావణుడు ఎంత మూరు?డు, రాముడు అరణ్యంలో 14,000 మంది రాక్షసులని, ఖర-దూషణులని సంహరించాడు. అలాంటివాడితో సంధి చేసుకుంటాయి అన్న ఆలోచన లేకుండా శూర్పణఖ మాటలు విని సీతని అపహరించడానికి వెళ్ళాడు.

పోని అప్పుడేని రాముడు అంత పరాక్రమము ఉన్నవాడని రావణుడు తెలుసుకోలేకపోయాడు అని అనుకుందాము. కాని రాజ్యభ్రష్టుడై అన్నగారి చేత తరమబడి, ఋష్యమూక పర్వత శిఖరములమీద కూర్చున్న సుగ్రీవుడిని రక్షించడం కోసమని ఆయనతో స్నేహాన్ని చేసుకొని, వాలిని ఒక్క బాణంతో సంహరించి, చేసుకున్న స్నేహానికి, ఒప్పందానికి నిలబడి సుగ్రీవుడిని రాజ్యమునందు ప్రతిష్ఠించినప్పుడైనా రావణుడి కళ్ళుతెరుచుకోలేదా.

పోని అప్పుడు కూడా తెలుసుకోలేకపోయాడు అని అనుకుందాము. కాని విభీషణుడు ధర్మబద్ధమైన మాట చెప్పాడు ' అన్నయ్య, నువ్వు రాముడిని నిగ్రహించలేవు, లంక అంతా నాశనమయిపోతుంది. నువ్వు చేసినది పాపపు నడువడితో కూడిన పని. నా మాట విని సీతమ్మని తీసుకెళ్ళి రాముడికి ఇచెయ్యి ' అని చెప్పాడు. విభీషణుడి మాటలు కాని రావణుడు విని ఉంటె ఇవ్వాళ లంక పట్టణానికి ఇంతటి చేటుకాలం దాపురించేది కాదు. తోడపుట్టినవాడైన కుంభకర్ణుడు రాముడి చేతిలో చనిపోయాడు, తన కుమారులైన నరాంతకుడు, అతికాయుడు మొదలైన వారందరూ మరణించారు, మహోదర, మహాపార్శులు మొదలైనవారు మరణించారు, ఆఖరికి ఇంద్రజిత్ కూడా లక్ష్మణుడి చేతిలో మరణించాడు. ఇంతమంది చనిపోయాక కూడా వచ్చినవారు సామన్య నరుడు కాదన్న ఆలోచన రావణుడికి రావట్లేదే? ఒకానొకసారి దేవతలందరూ కూడా రావణుడు చేస్తున్న అగడములను భరించలేక అందరూ కలిసి బ్రహ్మగారి దగ్గరికి వెళ్ళి ' అయ్యా! రావణుడు చేస్తున్న అగడాలు మేము భరించలేకపోతున్నాము, నరవానరములు చేతిలో తప్ప వాడికి వేరు చేతిలో చావు లేదు. ఇవ్వాళ వాడి ముందుకెళ్ళి నిలబడగలిగే ధైర్యం ఎవరికీ లేదు. సముద్రం కూడా కెరటాలతో వాడి ముందు నిలబడదానికి భయపడుతుంది, సూర్యుడు గట్టిగా ప్రకాశించడం లేదు, అలా దిక్పాలకులంతా కూడా శాసింపగలిగే స్థితిలో ఉన్నాడు. వాడి చేతిలో లోకములన్నీ పీడింపబడుతున్నాయి, మేము ఎలా జీవించాలి ' అని అడిగారు. అప్పుడు బ్రహ్మగారు ' నేను ఇవ్వాళ్లి నుంచి ఒక కట్టుబాటు చేస్తున్నాను. ఈ రాక్షసులు మూడు లోకములలోనూ తిరుగుతూ ఉంటూరు, ఒక చోట ఉండరు, దానివల్ల మీకు కొంత ఉపశాంతి కలుగుతుంది ' అని అన్నారు. దానివల్ల ఆ దేవతలు పూర్తి ఉపశాంతిని పొందకపోవడం చేత కొత్త ఆలోచన చేశారు. త్రిభువనులను తన కంటి మంట చేత నశింపచేసినవాణ్ణైన పరమశివుడు ఆ దేవతలందరు ప్రీతి చెంది, వాళ్ళ మనుల ప్రత్యక్షమయ్యి ' ఇంత తపస్సు కలిగిన రావణుడు మరణించడానికి కావలసిన విధంగా, నీత అన్న సేరుతో అమ్మవారు ఉదయించబోతోంది ' అని అరోజున శివుడు దేవతలకి వరం ఇచ్చాడు. అందుచేత రావణుడు అపహరించి తీసుకొచ్చిన ఆ మైథిలి సాక్షాత్తుగా రావణుడి ప్రాణములను తీసుకోదానికి, ఈ లంక పట్టణాన్ని సర్వనాశనం చెయ్యడానికి, రాక్షసులందరినీ పరిమార్చడానికి కాళ రాత్రిలా వచ్చింది. ఈ విషయాన్ని రావణుడు తెలుసుకోలేక రాముడి మీదకి యుద్ధానికి వెళుతున్నాడు " అని ఆ లంక పట్టణంలోని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇటువన్నక రాముడు అలసిపోయినవాడై ' ఈ రావణుడిని అసలు ఎలా సంహరించడం ' అని ఆలోచిస్తుండగా, ఆ సమయంలో దేవతలు, గంధర్వులు, యక్షులు, కిన్నెరులు, ఋషులు మొదలైనవారందరూ ఆకాశంలో ఇలాబిడ్డారు. అందరితోపాటుగా వారితో గణగణా అగస్త్య మహర్షి వచ్చి " రామ! రామ! ఇప్పుడు నేను నీకు ఆదిత్య హృదయం ఉపదేశం చేస్తున్నాను, దీనిని నువ్వు స్వీకరించు. ఇది కాని నువ్వు పొందావ, ఇక నీకు ఏ విధమైన అలసట ఉండదు. ఇది కాని నువ్వు పొందావ, ఇక నీకు ఏ విధమైన అలసట ఉండదు. ఇది శుభ మంగళమైన ఆదిత్య హృదయాన్ని నీకు భయం కలిగినప్పుడు కాని, అరణ్యంలో ఉన్నప్పుడు కాని చదువుకో, నీకు రక్ష చేస్తుంది " అని చెప్పి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించాడు. 1 నుండి 2 శ్లోకాలు అగస్త్యుడు శ్రీరాముడికి వద్ద కు వచ్చుట

3 నుండి 5 శ్లోకాలు: ఆదిత్య హృదయ పారాయణ వైశిష్ట చెప్పబడింది.

6 నుండి 15 శ్లోకాలు : సూర్యుడంటే బయటకు వ్యక్త మవుతున్న లోపలి ఆత్మ స్వరూపమని, బాహ్యరూపము అంత స్వరూపము ఒక్కటే.

16 నుండి 20 శ్లోకాలు : మంత్ర జపం 21 నుండి 24 శ్లోకాలు : సూర్యుడు గురించి శ్లోక మంత్రాలు 25 నుండి 30 శ్లోకాలు : పారాయణ వల్ల కలిగే ఫలం, పారాయణ చేయ వలసిన విధానం, సూర్యభగవనుడు శ్రీ రాముడు విజయాన్ని పొందేటట్టు ఆశీర్వదించడం అగస్త్యుడు అన్నాడు " ఈ ఆదిత్య హృదయాన్ని చదువు, నువ్వు నీ సర్వ శత్రువులని జయిస్తావు, నీ శత్రువులని దునుమాడేస్తావు, నీ కోరికలన్ని సిద్ధిస్తాయి. రావణుడు నీ చేతిలో నిహతుడు అవుతాడు " అన్నాడు.

రాముడు ఆ ఆదిత్య హృదయాన్ని మూడు సార్లు పఠించ అగస్త్యుడు వెళ్ళిపోయాడు. ఆ తరువాత రావణుడు నల్లటి గుర్రాలు కట్టి ఉన్న తన రథం మీద యుద్ధ భూమికి తీవ్రమైన వేగంతో వచ్చాడు.

అప్పుడు రాముడు " మాతలి! ప్రతిద్వంది వస్తున్నాడు. చాలా జాగ్రత్గా ఉండు, ఎంత మాత్రం పొరబడకు. రథాన్ని కుడి చేతి వైపుకి తీసుకువెళ్ళు. నేను నీకు చెప్పాను అని మరోలా అనుకోకు, నువ్వు ఇంద్రుడికి సారథ్యం చేస్తున్నవాడివి, నీకు అన్నీ తెలుసు. కాని నీ మనస్సునందు ధైర్యం ఉండడం కోసమని ఈ మాట చెప్పాను. వేరొకలా భావించకు " అన్నాడు.

ఆ యుద్ధ భూమిలో ఒకరికి ఎదురుగా ఒకరి రథాలని నిలబెట్టారు. ఆకాశంలో దేవతలు, యక్షులు, గంధర్వులు, కిన్నెరులు, కింపురులులు, ఋషులు, మహర్షులు, బ్రహ్మర్షులు అందరూ నిలబడి " రాముడు ఈ యుద్ధంలో గెలవాలి, రావణ సంహారం చెయ్యాలి " అని స్వస్తి వాచకం చేస్తున్నారు.

రావణుడు యుద్ధ భూమిలోకి వచ్చి నిలబడుతున్న సమయంలో ఆకాశం నుండి రక్త వర్షం కురిసింది, అదే సమయంలో మండలాకారంలో గాలులు తిరిగాయి, ఆకాశంలో గ్రద్దలు తిరుగుతూ వచ్చి ఆయన ధ్వజం మీద వాలాయి, నిప్కారణంగా అక్కడున్న భూమి కదిలింది, ఆకాశంలో మేఘాలు లేకుండానే రాక్షస సైన్యం వైపు పిడుగులు పడ్డాయి, ఆకాశం నుండి ఒక తోకచుక్క రావణుడి రథం మీద పడింది, రాక్షసులు తమ ఆయుధములను ప్రయోగిద్దామని చేతులు పైకి ఎత్తుతుంటే ఎవరో వచ్చి పట్టుకున్నట్టు చేతులు ఆగిపోయాయి, లంకా పట్టణం అంతా కాలిపోతున్నట్టు ఎర్రటి కాంతి పొందింది, ఇళ్ళలో ఉన్న గోడువంకల మీద రాబందులు వచ్చి దాడి చేశాయి, సూర్యమండలం నుంచి ఎర్రటి, తెల్లటి, పసుపు, ఆకుపచ్చ రంగులతో కూడిన కిరణాలు రావణుడి మీద పడ్డాయి, నిప్కారణంగా గుర్రాలు ఏడిచాయి, నక్కలు పెద్ద పెద్ద కూతలు కూశాయి, క్రూరమైన మృగాలు రావణుడి ముఖాన్ని చూస్తూ పెద్దగా అరిచాయి.

రామ-రావణ యుద్ధం ప్రారంభం అవ్వగానే అప్పటిదాకా కొట్టుకున్న వానరులు, రాక్షసులు ఒకరి పక్కన ఒకరు నిలబడి అలా చూస్తుండిపోయారు. రాముడు, రావణుడు ప్రయోగించిన బాణాలకి ఆకాశం అంతా చీకటి అయిపోయి, ఆకాశంలో గుడ్డుకుంటున్న బాణములా మెరుపులే కనపడుతున్నాయి. అప్పుడు రావణుడు కొన్ని బాణములని రాముడి రథం యొక్క ధ్వజం మీదకి ప్రయోగించాడు. ఆ రథం యొక్క శక్తి చేత రావణుడు వేసిన బాణములు నిర్వీర్యం అయిపోయాయి. తరువాత రాముడు వేసిన బాణములకి రావణుడి ధ్వజం విరిగిపోయి నేలమీద పడిపోయింది. ఆ తరువాత రావణుడు బాణములతో రాముడి రథాన్ని లాగుతున్న గుర్రాలని కొట్టాడు. కాని ఆ గుర్రాలు రావణుడి బాణాలు తగిలినా కనీసం కదలను కూడా కదలలేదు. రావణుడు వేస్తున్న మాయతో కూడిన బాణములు నుంచి కొన్ని వేలు రోళ్ళు, వర్తకములు, పుక్కలు, రోళ్ళు, చిత్ర విచిత్రమైనవన్నీ వుట్టి రాముడి రథం మీద పడిపోతున్నాయి. రావణుడి అన్ని బాణములకు సమాధానంగా రాముడు బాణ ప్రయోగం చేసి రావణుడి సారథిని, గుర్రాలని, ధ్వజాన్ని కొట్టాడు.

వాళ్ళిద్దరూ చేస్తున్న యుద్ధాని సమ్రదాయిన్ని క్షోభించాయి, నదులు గట్టు దాటి ప్రవహించాయి, భూమి అంతా కదిలిపోయింది, సూర్యమండలం అంతా భూమముతో ఆవహించబడి ఉంది, బ్రహ్మాండములో ఉన్న సర్వ భూతములు కలత చెందాయి.

గగనం గగనాకారం సాగరోపమం
రామ రావణయోర్యుద్ధం రామరావణయోరివ

ఆ భయంకరమైన యుద్ధాన్ని వర్ణిస్తూ వాల్మీకి మహర్షి " ఆకాశానికి ఆకాశమే పోలిక, సముద్రానికి సముద్రమే పోలిక, రామ-రావణ యుద్ధానికి రామ-రావణ యుద్ధమే పోలిక " అన్నారు.

అప్పుడు రాముడు వేసుకో కూడిన సర్పం వంటి బాణమును తీసి, వింటినారికి సంధించి, రావణుడి కంఠానికి గురిచూసి విడిచిపెట్టాడు. ఆ బాణం తగలగానే రావణుడి ఒక శిరస్సు తెగిపోయి భూమి మీద పడిపోయింది. ఆ శిరస్సు అలా పడిపోగానే మళ్ళీ ఒక కొత్త శిరస్సు మొలకెత్తింది. మళ్ళీ బాణం పెట్టి ఇంకోక శిరస్సుని రాముడు కొట్టాడు, అది కూడా మొదటిదానిలాగానే కిందపడిపోయింది, కాని మళ్ళీ కొత్త శిరస్సు పుట్టింది. అలా రాముడు మొత్తం 100 సార్లు రావణుడి శిరస్సులని కొట్టాడు.

అప్పుడు రాముడు అనుకున్నాడు ' ఈ బాణంతో మారీచుడిని, ఖరుడిని, దూషణుడిని, వాలిని సంహరించాను. ఈ బాణానికి ఎదురులేదు, ఈ బాణంతో నప్పటికి నూరు తలకాయలు భూమి మీద పడేశాను. కాని ఈ బాణం రావణుడి చంపలేకపోతుంది ' అని అనుకున్నాడు.

వాళ్ళిద్దరి మధ్య ఆ యుద్ధం 7 రాత్రులు, 7 పగళ్ళు, ఒక్క క్షణం కూడా విరామం లేకుండా జెరిగింది. ఆకాశం అంతా దేవతలు, ఋషులు మొదలైన వాళ్ళతో నిండిపోయింది.

అప్పుడు మాతలి " రామ! 7 రాత్రులు 7 పగళ్ళు నుంచి యుద్ధం చేస్తున్నావు. దేవతలందరూ రావణుడి శిరస్సు పడిపోయే ముహూర్తాన్ని నిర్ణయించిన సమయం ఆసన్నమయిపోయింది. అగస్త్యుడు ఇచ్చిన దివ్యమైన అస్త్రం నీయొక్క బాణతూణీరంలో ఉంది, దానిని బయటకి తీసి అభిమంత్రించి విడిచిపెట్టు " అన్నాడు.

అప్పుడు రాముడు ఆ అస్త్రాన్ని బయటకి తీస్తుండే, అది పుట్టలోనుంచి బయటకి వస్తున్న బ్రహ్మాండమైన సర్పంలా ఉంది. లోకాలని రక్షించమని ఆ అస్త్రాన్ని బ్రహ్మగారు దేవేంద్రుడికి ఇచ్చారు. ఆ అస్త్రాన్ని అభిమంత్రించి విడిచిపెట్టగానే అది వాయు వేగంతో వెళ్ళిపోతుంది, దానికున్న బంగారు ముఖములలో అగ్ని, సూర్యుడు ఉంటారు, దాని శరీరం బ్రహ్మమయం అయ్యి ఉంటుంది, సుర్యుడివంటి తేజస్సులో ఉంటుంది, ధూమంలో నిండిపోయిన కాలాగ్నిలా ఉంటుంది. ఆ బాణం ఇంకకముందు ఎన్నో పర్వతాలని చీల్చుకుంటూ, ద్వారాలని బద్దలుకొడుతూ, సరోవరాలని వెరుచుకుంటూ, ఎందరో రాక్షసుల గుండెల్ని బేధించుకుంటూ వెళ్ళింది. దాని ఒంటి మీద కొండెల రక్తం, కొవ్వు ఉంటాయి. ఆ బాణం ఇంకకముందు ఎక్కడెక్కడ ప్రయోగింపబడిందో అక్కడ వెంటనే డేగలు, గ్రద్దలు, రాబందులు, నక్కలు, క్రూరమృగాల గుంపులుగా వచ్చి చనిపోయిన శత్రువుల మాంసాన్ని తినేవి.

రాముడు ఆ బాణాన్ని చేతితో పట్టుకుని దానిమీద వేదప్రోక్తంగా బ్రహ్మాస్త్రాన్ని అభిమంత్రించాడు. ఆయనలా బ్రహ్మాస్త్రాన్ని అభిమంత్రించేసరికి భూమి అంతా కంపించింది. అప్పుడాయన ఆ బాణాన్ని వింటినారికి తగిలించి, చెవి వరకూ లాగి, పరమాత్మని స్తోత్రం చేస్తు, శత్రువు నిగ్రహింపబడాలని కోరుకుంటూ విడిచిపెట్టాడు. ఆ బాణం ఒక్క క్షణంలో భయంకరమైన ధ్వనిని చేస్తు, లోకాలన్నిటినీ క్షోభిం చేస్తూ, ఇంతకాలం ఏ రావణుడు లోకములన్నిటినీ పీడించాడో, ఆ రావణుడి గుండెల్ని బద్దలు చేస్తూ ఆయన వక్షస్థలం నుండి దూసుకు వెళ్ళింది.

రావణుడి చేతిలో ఉన్న ధనుస్సు, ఆయుధములు కింద పడిపోయాయి, ప్రాణాలు విడిచిపెట్టేసి ఆ శరీరంతో కింద పడిపోయాడు. రావణాసురుడు మరణించాడు.

రావణుడు మరణించగానే ఆకాశంలో దేవదుందుభులు మ్రోగాయి. వెంటనే సుగ్రీవుడు, లక్ష్మణుడు, అంగదుడు, ఋషభుడు, వేగదర్శి, నీలుడు, సుషేణుడు, గంధమాధనుడు, మైందుడు, జాంబవంతుడు, కన్నొక్క పట్టణాన్ని స్వాధీనం చేసుకొని క్షేమంగా ఉన్నానని చెప్పు. విభీషణుడికి పట్టాభిషేకం అయిపోయిందని చెప్పు. అందుకని ఇవ్వాళ సీత నా మిత్రుడైన విభీషణుడి ఇంట్లో ఉంది కనుక బెంగపడవలసిన అవసరం లేదని చెప్పు " అన్నాడు.

హనుమంతుడు సీతమ్మ దగ్గరికి వెళ్ళగా, సీతమ్మ హనుమంతుడిని చూసి తల తిప్పుకొని ఏదో ధ్యానం చేసుకుంటుంది. మళ్ళి ఒ సారి హనుమంతుడి వంక చూసి " హనుమ! నువ్వు కదా " అన్నది.

అప్పుడు హనుమంతుడు " సీతమ్మ! రాముడు సుగ్రీవుడిని, విభీషణుడిని తన పక్కన పెట్టుకుని, వాళ్ళ యొక్క సహాయంతో రావణుడిని సంహరించి లంకని తనదిగా చేసుకున్నాడు. ఇవ్వాళ విభీషణుడిని లంకా రాజ్యానికి రాజుగా చేశారు. ఇప్పుడు నువ్వు రాముడి మిత్రుడైన విభీషణుడి ప్రమదావనంలో ఉన్నావు, అందుచేత నువ్వు బెంగపడవలసిన పరిస్థితి లేదు. నీ శోకాన్ని విడిచిపెట్టు " అన్నాడు. అప్పుడు సీతమ్మ " ఎంత మంచిమాట చెప్పావయ్య హనుమ " అని చెప్పి ఒక్క నిమిషం అలా ఉండిపోయింది.

అప్పుడు హనుమంతుడు " అదేమిటమ్మ ఏమి మాట్లాడావు " అన్నాడు.

సీతమ్మ " 10 నెలల నుంచి ఈ మాట ఎప్పుడు వింటాన అని తపస్సు చేశాను కదా హనుమ. నువ్వు నిజంగా వచ్చి ఈ మాట చెప్పేటప్పటికి నా నోట వెంట మాటురేలేదు. నువ్వు చెప్పిన మాటకి నేను చాలా ఆనందాన్ని పొందాను. కాబట్టి నేను నీకు ఏదో ఒక బహుమతి ఇవ్వాలి, కాని నేను ఆలోచన చేస్తే, నేను నీకు ఏమి ఇవ్వగలను. ఎంత బంగారం ఇచ్చినా, రత్నాలు ఇచ్చినా, మూడు లోకములని ఇచ్చినా సరిపోదు. ఇవ్వాళ నీకు ఇవ్వదానికి నా దగ్గర ఏమిలేదు హనుమ. నువ్వు మధురతా మధురంగా మాట్లాడతావు, నీకు అష్టాంగ యోగంతో కూడిన బుద్ధి ఉంది, ధీరయము, సరాత్రమము, తేజస్సు ఉంది. నిన్ను చూసి పొంగిపోతున్నానయ్య " అనింది.

అప్పుడు హనుమంతుడు " అమ్మ! నువ్వు నా గురించి ఇన్ని మాటలు చెప్పి, నాకు ఇవ్వదానికి నీ దగ్గర గొప్ప వస్తువు లేదన్నావు కదా. నేనొక వరం అడుగుతాను ఇస్తావ తల్లి " అని, " ఇంతకముందు వచ్చినప్పుడు శింపచా వృక్షం దీపం కూర్చుని చూశానమ్మా, ఈ రాక్షస స్త్రీలందరూ నీ గురించి ఎన్ని మాటలు మాట్లాడారు. నువ్వు బ్రతికుండగా నిన్ను వాటాలు వేసుకున్నారు. ' నిన్ను అనుమతించాను హనుమ ' అని ఒక్కమాట అను, నేను వాళ్ళని గోళ్ళతో గిల్లేస్తాను, మోకాళ్ళతో గుద్దేస్తాను, కొంతమందిని పళ్ళు పీకేస్తాను, కొంతమందిని జుట్టు పీకేస్తాను, కొంతమందిని గుద్దేస్తాను " అన్నాడు.

అప్పుడు సీతమ్మ " హనుమ! వాళ్ళు దాంబికం, ప్రభువు ఎలా చెయ్యమంటే వాళ్ళు అలా చేస్తారు. దోషం వాళ్ళది కాదు, దోషం ప్రభువుది. ఏ దోషం వాళ్ళయందు ఉండని వాళ్ళని చంపేస్తావు. నీ ప్రభువు చెబితే నువ్వు వేసేసుకున్నా, వాళ్ళ ప్రభువు చెప్పినట్టు వాళ్ళు చేశారు. ప్రభుభక్తి విషయంలో నువ్వు ఎటువంటివాడివో వాళ్ళు కూడా అటువంటివాళ్ళే. గతంలో నేను చేసిన పాపం ఏదో ఉంది, ఆ పాపానికి ఫలితాన్ని నన్ను కష్టాలు పడ్డాను.

పూర్వకాలంలో ఒక వేటగాడు ఆడవిలో వెళ్ళిపోతుంటే ఒక పెద్ద పులి అతనిని తరుముకొచ్చింది. అప్పుడా వేటగాడు పరిగెత్తుకుంటూ వెళ్ళి ఒక చెట్టు ఎక్కాడు. తిరా చెట్టు మీదకి ఎక్క చూస్తే అక్కడ ఒక భల్లూకం పడుకొని ఉంది. ఆ వేటగాడు పైకి వెళితే భల్లూకం తినేస్తుంది, కిందకి వెళితే పులి తినేస్తుంది.

ఈ స్థితిలో పులి భల్లూకంతో ' వాడు నరుడు, మనిద్దరమూ క్రూర జంతువులము, మనిద్దరిది ఒక జాతి, వాడిది ఒక జాతి, కనుక వాడిని కిందకి తోసేయ్యి ' అనింది.

అప్పుడా భల్లూకం ' వాడు తెలిసో తెలియక ఆర్తితో పరుగు పరుగున నేనున్న చెట్టు ఎక్కాడు, అందుకని వాడు నన్ను శరణాగతి చేసినట్టు. వాడు నాకు అతిథి. కనుక నేను వాడిని తొయ్యను, **(మిగతా 5లో)**

(4వ పేజీ తరువాయి)

నేను వాడికి ఆతిథ్యం ఇస్తున్నాను ' అనింది.

ఆ పెద్ద పులి అలా చెట్టు కిందనే ఉంది. కొంతసేపయ్యాక భల్లూకం వేటగాడితో ' నాకూ పెద్ద పులి చేత ప్రమాదమే. నాకు నిద్రొస్తోంది, నిద్రొస్తే జారి కిందపడిపోతాను. అందుకని నేను నీ ఒడిలో తల పెట్టుకుని పడుకుంటాను, కొంచెం పడిపోకుండా చూడు ' అనింది. అప్పుడా వేటగాడు ' తప్పకుండా పడుకో ' అన్నాడు.

ఆ భల్లూకం పడుకున్నాక పెద్ద పులి అనింది ' దానికి నిద్రలేచాక ఆకలి వేస్తుంది. అది సహజంగా క్రూర జంతువు కనుక నిన్ను చంపేసి తింటుంది. అందుకని ఇదే ఆదును, నువ్వు ఆ భల్లూకాన్ని కిందకి తోసెయ్యి. అప్పుడు నేను ఆ భల్లూకాన్ని తిని వెళ్ళిపోతాను, తరువాత నువ్వు కూడా వెళ్ళిపోవచ్చు ' అనింది.

ఆ మాట వినగానే ఆ వేటగాడు నిద్రపోతున్న భల్లూకాన్ని కిందకి తోసేశాడు. ఆ భల్లూకం కిందకి పడిపోయి పడిపోయి ఒక చెట్టుకొమ్మని పట్టుకొని పైకి ఎక్కింది. అప్పుడా పులి ' చూశావ, నిద్రపోతున్న నిన్ను వాడు కిందకి తోసేశాడు, ఎప్పటికైనా మనిషి మనిషే మనం మనమే. అందుకని వాడిని కిందకి తోసెయ్యి ' అనింది.

అప్పుడా భల్లూకం ' అవకాశం చేసినవాణ్ణి అయినా, వాడు నా ఇంటికి వచ్చాడు కాబట్టి, అపకారికి కూడా ప్రయత్నపూర్వకంగా ఆపకారము చెయ్యకూడదు కాబట్టి నేను ఆ వేటగాడిని తొయ్యను ' అని ఒక భల్లూకం చెప్పింది. నేను మనుష్య స్త్రీగా పుట్టి, క్షత్రియ కాంతనై, రాముడికి ఇల్లాలినై ఆ రాక్షస స్త్రీలని చంపిస్తే నేను ఉత్తమ కులాంగనను అవుతాను. చెడ్డగా ఎవరున్నాడో, ఎవరు పాడియాపాడో వాడి మీద దయ ఉండాలి. ఈ రాక్షస స్త్రీలు చెయ్యకూడని పనులు చేశారు, వీళ్ళ మీద కదా నేను దయతో ఉండాలి. వీళ్ళందరికి నా రక్త ' అనింది.

" అమ్మ! ఈ మాట చెప్పడం నీకే చెల్లింది తల్లి " అని సీతమ్మతో అని, అళ్ళడినంచి బయలుదేరి రాముడి దెగ్గిరికి వెళ్ళి " రామ! సీతమ్మ నీ దర్శనం చెయ్యాలని అనుకుంటోంది " అని రాముడితో చెప్పాడు.

హనుమంతుడు చెప్పిన మాట విన్న రాముడు కొంచెంసేపు ఆలోచించాడు, ఆ సమయంలో ఆయన కళ్ళల్లో నీళ్ళు నిండాయి. చాలా శోకం పొందినవాడిలా అయ్యి, ఒకసారి భూమివంకక చూసి, తన పక్కన ఉన్న విభీషణుడిని పిలిచి " విభీషణ! నువ్వు లోపలికి వెళ్ళి, సీతకి నేను చెప్పానని చెప్పి తలస్నానం చేయించి, పట్టు వస్త్రం కట్టించి, అన్ని అలంకారములు చేసి నా దగ్గరికి ప్రవేశపెట్టు " అన్నాడు. రాముడి మాటలు విన్న విభీషణుడు ఆశ్చర్యపోయి సీతమ్మ దెగ్గరికి వెళ్ళి " సీతమ్మ! నువ్వు తలు స్నానం చేసి, పట్టబట్ట కట్టుకొని, ఒంటినిండా అలంకారాలు చేసుకుని వస్తే రాముడు నిన్ను చూడాలని అనుకుంటున్నాడు " అన్నాడు.

సీతమ్మ అనింది " నేను ఎలా ఉన్నానో అలానే వచ్చి రామదర్శనం చేసుకోవాలని నా మనస్సు కోరుకుంటోంది " అనింది.

విభీషణుడు అన్నాడు " అమ్మ! అది రాము ఆజ్ఞ. ప్రభువు ఎలా చెప్పాడో అలా చెయ్యడం మంచిది. అంతపుర కాంతలు నీకు తలస్నానం చేయిస్తారు, నువ్వు దివ్యాంగరాదములను అలుదుకొని, మంచి భూషణములను వేసుకొని, రాముడికి దర్శనం ఇవ్వమ్మా " అన్నాడు. సీతమ్మ స్నానం చేసి అలంకరింపుకున్నాక పరదాలు కట్టిన ఒక పల్లకి ఎక్కించి రాముడి దెగ్గరికి తీసుకు వెళ్ళారు. అప్పుడు రాముడి ముఖంలో సంతోషం, దైన్యం, కోపం కనపడ్డాయి.

అప్పుడు రాముడు " మీరు అవిడని పల్లకిలో ఎందుకు తీసుకొస్తున్నారు. దిగి నడిచి రమ్మంది " అన్నాడు.

అలా నడిచి వస్తున్న సీతమ్మని చూడడం కోసమని అక్కడున్న వానరాలు ఒకరిని ఒకరు తోసుకుంటున్నారు (ఆ వానరాలు అప్పటిదాకా సీతమ్మని చూడలేదు). అప్పుడు సుగ్రీవుడు కొంతమందిని ఆజ్ఞాపించి ఆ వానరాలని వెనక్కి తొయ్యమన్నాడు.

రాముడన్నాడు " ఈ సీత కోసం వాళ్ళు తమ ప్రాణాలని పణంగా పెట్టి యుద్ధం చేశారు. ఇప్పుడావిడ నడిచొస్తుంటే వాళ్ళని కొట్టి దూరంగా తోసేస్తారా. వాళ్ళందరూ సీతని చూడవలసిందే. ఎవరైనా ప్రియ బంధువులు వియోగం పొందినప్పుడు, రాజ్యంలో క్షోభ ఏర్పడినప్పుడు, యజ్ఞం జరుగుతున్నప్పుడు, యుద్ధం జరుగుతున్నప్పుడు అంతఃపుర కాంతలు బయటకి రావచ్చు. ఇన్నాళ నేను యుద్ధభూమిలో ఉన్నాను, కనుక భర్త దర్శనానికి సీత ఆలా రావచ్చు. నా పక్కన ఉండగా సీతని చూడడంలో దోషులేదు " అన్నాడు.

అప్పుడు హనుమంతుడు " రామ! ఎవరి కోసం మనం ఇంత కష్టపడి యుద్ధం చేశామో, ఆ సీతమ్మ మీ దెగ్గరికి వచ్చింది " అన్నాడు.

అప్పుడు సీతమ్మ రాముడి దెగ్గరికి వచ్చి, తన భర్త తన పట్ల అసంతుష్టుగా లేకపోవడం వల్ల ఏడుస్తూ, ఆ ముసుగులో నుంచి " అర్యపుత్రా " అని, అలా నిలబడిపోయింది.

అప్పుడు రాముడు " శత్రువుని జయించాను, నిన్ను పొందాను. ఏ దైవము యొక్క అనుగ్రహము లేకపోవడము చేత, ఏ ప్రయత్నం యొక్క ఫలితమము చేత నువ్వు అపహరింపబడ్డావో దానిని పురుష ప్రయత్నం చేత దిద్దాను. రావణుడిని సంహరించి నిన్ను తెచ్చుకున్నాను. అపారమైన పౌరుషము, పరాక్రమము ఉన్నవాడికి ఏదన్నా అవమాన వస్తే, వాడు తన ప్రయత్నంతో ఆ అవమానని తుడిచిపెట్టుకోవాలి, వాడు చేతకానివాడు అని ప్రపంచం అంటుంది. అందుకని నా ప్రయత్నంతో వచ్చిన అవమానని తుడిచిపెట్టడానికి, రాముడి భార్యని రావణుడు అపహరిస్తే, రావణుడిని రాముడు ఏమి చెయ్యలేదు అని అనకుండా ఉండడం కోసం రావణుడిని సంహరించాను. 100 యోజనముల సముద్రాన్ని గడిచి లంక పట్టణాన్ని చేరి, హనుమ చేసిన ఈ లంకా భీభత్సం అంతా నేటితో సార్థకాన్ని పొందింది. నేను ఇదంతా కష్టపడి చేసింది నా పేరు ప్రఖ్యాతులు నిలబెట్టకోడానికి. ఇక్ష్వాకు వంశంలో జన్మించాను కాబట్టి, రాముడు చేతకానివాడు అన్న అపవాదు నా మీద పడకూడదు కాబట్టి ఇదంతా చేశాను. రాముడు సీతని తిరిగి తెచ్చుకోలేకపోయాడు అన్న కళంకం మా వంశంలో ఉండిపోకూడదు, అందుకని నిన్ను గెలిచి తెచ్చుకున్నాను.

సీత! ఇన్నాళ నీ చారిత్రము శంకింపబడింది. నువ్వు చాలాకాలం రాక్షసుని గృహంలో ఉన్నావు. నువ్వు అలా ఉన్న కారణం చేత నిన్ను చూస్తున్నవుడు నాకు ఎలా ఉండో తెలుసా, కంటియందు జబ్బు ఉన్నవాడు దీపాన్ని ఎలా చూడలేడో, అలా నేను నీ వంక చూడలేకపోతున్నాను. నీకు తెలుసు నాకు తెలుసు, నువ్వు అపార శౌందర్యరాశివి, నిన్ను చూసినవాడు చపలచిత్తుడైతే వెంటనే నీ యందు మనస్సు పెట్టుకుంటాడు. పరమ చపలచిత్తుడైన రావణుడు నిన్ను చూడకూడని రూపు చూశాడు, బలవంతంగా నీ జుట్టు పట్టి ఈడ్చాడు, తన తొడ మీద కూర్చోపెట్టుకున్నాడు, గుండెల మీద వేసుకున్నాడు, అశోకవనంలో పెట్టాడు, 10 నెలలు నిన్ను చూశాడు. నువ్వు మహా అందగత్తెవి, వయస్సులో ఉన్నదానివి. అటువంటి నువ్వు ఖచ్చితమైన నడువడికే ఉన్నావని నేను లేనా నమ్మను. అందుకని ఇవ్వుడు నీ ఇష్టం, నీకు ఎవరు వద్దనే వాళ్ళతో వెళ్ళొచ్చు. లక్ష్మణుడితో కాని, భరతుడితో కాని, విభీషణుడితో కాని, సుగ్రీవుడితో కాని నువ్వు వెళ్ళిపోవచ్చు, వీళ్ళు కాదు ఈ పని దిక్కులలో నీకు ఎవరు నచ్చినా వాళ్ళతో వెళ్ళిపోవచ్చు. నేను నీకు అనుమతి ఇస్తున్నాను, నువ్వు వెళ్ళిపోవచ్చు. నీతో నాకు మాత్రం ఏవిధమైన అవసరం లేదు " అన్నాడు.

అప్పుడు సీతమ్మ " రామ! నన్ను చిన్నతనంలో పాణిగ్రహణం చేశావే, నా చెయ్యి పట్టుకున్నావే, చాలా కాలం కలిసి దాంపత్య జీవనం చేశామే, నేను ఎటువంటిదానన్నో నీకు తెలియదా, నేనంత చేతకాని స్త్రీలా నీకు కనపడుతున్నాన. నేను నిజంగా అటువంటి చారిత్రము ఉన్నదానిని అని నువ్వు అనుమానించినవాడివే ఆనాడు హనుమని నాకోసం ఎందుకు పంపించావు. నేను రాక్షసుల మధ్యలో ఉన్నాను అని హనుమ నీకు చెబితే, మళ్ళీ హనుమతోనే నేను నీ చారిత్రమును శంకిస్తున్నాను అని కబురు చేస్తే నేను ప్రాణాలు విడిచిపెట్టేదాన్ని. అలా చెయ్యకుండా నాకోసం ఎందుకు ప్రాణ సంకటాన్ని పంపావు, ఎందుకు సముద్రానికి సేతువు కట్టి, లంకకి వచ్చి, అంత యుద్ధం చేశావు. యుద్ధంలో జయాపజయములు విధి నిర్మితములు, నువ్వు గెలవచ్చు రావణుడు గెలవచ్చు. నాయందు నీకు ప్రేమ ఉంది కాబట్టి అంత ప్రాణ సంకటం తెచ్చుకున్నావు. కాని ఇవ్వాళ ఎందుకింత బేలగా మాట్లాడుతున్నావు. నేను స్త్రీని కాబట్టి ఎలా అయినా మాట్లాడచ్చు అనుకుంటున్నావా. నా భక్తి, నా శౌర్యం, నా నడువడి అన్నిటినీ వెనక్కి తోసేశావు. నేను బతికుంటే రాముడికి ఇల్లాలిగా బతుకుతాను, చచ్చిపోయినా రాముడికి ఇల్లాలిగానే చచ్చిపోతాను. ఒకసారి అపనింద పడ్డాక నాకీ జీవితంతో సంబంధం లేదు. లక్ష్మణా! చితి పేర్చు " అనింది. అప్పుడు లక్ష్మణుడు రాముడివంక కనుగుడ్లు మిటకరిస్తూ కోపంగా చూశాడు. రాముడు అంతకన్నా కోపంగా, ఎర్రటి కళ్ళతో లక్ష్మణుడివంక చూసేసరికి లక్ష్మణుడు గబగబా చితిని పేర్చాడు.

అప్పుడు సీతమ్మ " నా మనస్సు రాముడియందే ఉన్నదైతే, సర్వకాలములయందు రాముడిని ధ్యానము దేనిన దానినైతే, పృథ్వీ, ఆకాశము, అష్ట దిక్పాలకులు, అంతరాత్మ, అగ్ని సాక్షిగా ఉండి, ఒక్క క్షణం కూడా నా మనస్సు రాముడిని విడిచిపెట్టనిది నిజమే అయితే ఈ అగ్నిహోత్రుడు నన్ను రక్షించుగాక " అని చెప్పి అగ్నిలో దూకింది.

అలా సీతమ్మ అగ్నిలో దూకగానే బ్రహ్మ, శివుడు, ఇంద్రుడు, దేవతలు మొదలైనవారందరూ అక్కడికి వచ్చారు. వాళ్ళకి నమస్కారం చేస్తున్న రాముడిని చూసి వాళ్ళు అన్నారు " ఆదిమిటయ్యా రామ అంత పని చేశావు. నువ్వు సాక్షాత్తూ శ్రీ మహా విష్ణువివి. నువ్వు లోకములను సృష్టించగలిగినవాడివి, లయం చెయ్యగలిగినవాడివి, పరబ్రహ్మానివి. సీతమ్మని అగ్నిలో ప్రవేశించమని ఎలా చెప్పగలిగావయ్య " అన్నారు.

అప్పుడు రాముడు " మీరందరూ నేను చాలా గొప్పవాడిని అని అంటున్నారు, నేను పరబ్రహ్మాన్ని అంటున్నారు, కాని నేను ఆలా అనుకోవడం లేదు. నేను దశరథ మహారాజు యొక్క కుమారుడిని, రాముడిని, నరుడిని అని అనుకుంటున్నాను. నేను యదార్థముగా ఎవరినో మీరు చెప్పండి " అన్నాడు.

అప్పుడు బ్రహ్మ " సృష్టికి ముందు ఉన్నవాడివి నువ్వు, స్థితికారుడివి నువ్వు, లయకారుడివి నువ్వు, వరాహావతారివి నువ్వు, భూమిని ఉద్ధరించినవాడివి నువ్వు, ఆరోగ్యం నువ్వు, కోపం నువ్వు, రాత్రి నువ్వు, నీ రోమకూపాల్లో దేవతలు ఉంటారు, నమస్తుమ నీయందే ఉంది, అంతర్యామునందు ఉండేయోయివాడివి నువ్వు, నువ్వు కన్ను ముస్తే రాత్రి, కన్ను తెరిస్తే పగలు " అని రాముడిని స్తోత్రం చేశారు. తరువాత అగ్నిహోత్రంలో నుంచి అగ్నిదేవుడు తన తొడ మీద సీతమ్మని కూర్చోపెట్టుకొని బంగారు సింహాసనం మీద పైకి వచ్చాడు.

అప్పుడాయన " రామ! ఈవిడ మహాపునీత. గొప్ప పుణ్యదారిత్రము ఉన్నది, ఈ తల్లి కంటితో కూడా దోషం చెయ్యలేదు. ఈవిడ పాతివ్రత్యం వల్ల రాక్షస సంహారం జరిగింది. ఈ తల్లి మనస్సుతో కాని, వాక్కుతో కాని పాపం చెయ్యలేదు. నేను సమస్త జీవుల యొక్క కర్మలని చూస్తూంటాను, ఈ తల్లియందు కించిత్ దోషం లేదు. రామ! సర్వకాల సర్వావస్థలయందు నీ నామం చెప్పుకుని, నీ పాదములయందు మనస్సు పెట్టుకున్న తల్లి ఈ సీతమ్మ. నువ్వు ఇంకొక మాట చెబితే నేను అంగీకరించను. ఈమెని నువ్వు స్వీకరించు " అన్నారు.

అప్పుడు రాముడు " మీరందరూ చెప్పవలసిన అవసరం లేదు, సర్వకాలములయందు ఈమె మనస్సు నా దెగ్గర ఉండని నాకు తెలుసు. సుముద్రం చెలియలి కట్టని దాటనట్టు, అగ్నిని చేత పట్టలేనట్టు, సీతని రావణుడు తాకలేడన్న విషయం నాకు తెలుసు. కాని ఈ విషయం రేపు లోకమంతటికి తెలియాలి. చేతకానివాడు రాముడని లోకం అనకూడదు. సీత చారిత్రము ఏమిటో లోకానికి చెప్పాలని భర్తగా నేను అనుకున్నాను " అన్నాడు.

అప్పుడు రాముడు సీతమ్మ భుజం మీద చెయ్యివేసి ఆమెని దెగ్గరికి తీసుకున్నాడు. ఈ దృశ్యాన్ని చూసిన వానరులందరూ ఆనందంతో పొంగిపోయారు. దేవతలందరికీ పాటుగా అక్కడికి వచ్చిన శివుడు అన్నాడు " నాయన రామ! నీ తమ్ముడైన భరతుడు అయోధ్యలో దీనంగా ఉన్నాడు, ఆయనని ఓదార్చు. నీ తల్లి అయిన కౌసల్యని ఊరడించు. కైకేయి, సుమిత్రలకి నమస్కరించు. లక్ష్మణుడిని ఊరడించు. ఇజ్జాకు వంశీయులు ఇంతకాలం నుంచి పరంపరగతంగా పరిపాలిస్తున్న రాజ్యాన్ని నువ్వు పరిపాలించి, నీవారిని సంతోషపెట్టు. ఏ వంశంలో నువ్వు జన్మించావో ఆ వంశాన్ని పెంచు. యాగాలు చెయ్యి, బ్రాహ్మణులకు భూరి దానాలు చేసి పరమ సంతృప్తిని పొందు. తదనంతరం స్వర్గానికి దేవుకుంటుగానే. అదిగో, ఆ విమానంలో మీ తండ్రిగారైన దశరథ మహారాజు ఉన్నారు, వెళ్ళి చూడు " అన్నాడు.

తండ్రిని చూడగానే లక్ష్మణుడితో కలిసి రాముడు నమస్కారం చేశాడు. అప్పుడు దశరథుడు రాముడిని ఒకసారి ఆనందంతో గట్టిగా కౌగిలించుకొని తన తొడ మీద కూర్చోబెట్టుకుని " రామ! నేను సర్వలోకాలలో విహరించినూర, ఇంద్రలోకంలో తిరిగినూర, కాని నువ్వు లేకపోతే అది కూడా నాకు పెద్ద సుఖంగా అనిపించలేదూర. ఆనాడు నీకు పట్టాభిషేకాన్ని చేద్దామ అనుకోవడం, నేను ఎంతో ఆనందాన్ని పొందడం, రాత్రి కైక దగ్గరికి వెళ్ళడం, కైక వరాలు కోరడం, నీ పట్టాభిషేకం భగ్నం అవ్వడం, ఆనాడు నేను ఏడ్చి ఏడ్చి నా శరీరాన్ని వదిలిపెట్టడం నాకు ఇంకా జ్ఞాపకం ఉన్నాయి. నేను ఇప్పుడు తెలుసుకున్నదేంటంటే, ఆ పట్టాభిషేకం భగ్నం అవ్వడానికి కారణం దేవతలు. రావణ సంహారం జెరగాలి కనుక దేవతలు ఆనాడు నీ పట్టాభిషేకాన్ని భగ్నం చేశారు " అన్నాడు.

అప్పుడు రాముడు " ఆనాడు మీరు భావనా వ్యగ్రతని పొంది, నా పట్టాభిషేకం భగ్నం అవ్వడానికి కైకమ్మ కారణం అనుకొని ' ఇప్పుడే నేను నిన్ను విడిచిపెట్టేస్తున్నాను, నువ్వు నా భార్యవి కావు, నీ కుమారుడు భరతుడు నాకు కొడుకు కాదు ' అన్నారు. ఆ మాటని మీరు ఉపసంహరం చెయ్యండి, నేను సంతోషిస్తాను " అన్నాడు.

అప్పుడు దశరథుడు " నువ్వు కోరుకున్నటు తప్పకుండా జెరుగుతుంది " అన్నాడు. తరువాత అయోధ్య లక్ష్మణుడితో " నాయన లక్ష్మణా! నువ్వూరా ప్రాణుడివి అంటె. చక్కగా అన్నయ్య సేవ చేశావు, ఇలాగే సర్వకాలములయందు అన్యయ్యని, వదినని సేవిస్తూ నీ జన్మ చరితార్థం చేసుకో " అన్నాడు.

అప్పుడు దశరథుడు రామలక్ష్మణుల వెనకాల తనకి నమస్కారం చేస్తూ నిలబడ్డ సీతమ్మని దెగ్గరికి పిలిచి " అమ్మా కౌసల్య! నీ మనస్సుకి కష్టం కలిగిందా. ' సీత! సీతే నాకు ప్రయోజనం లేదు, నిన్ను విడిచిపెట్టేస్తున్నాను, నీ ఇష్టం వచ్చిన చోటికి వెళ్ళు ' అని మావాడు అన్నాడు కదా, అలా అన్నాడని నువ్వు బాధపడ్డావ్. ఇవ్వాళ నేను ఉత్తరలోకవాసినమ్మ, తప్పు మాట చెబితే కింద కి పడిపోతాను, నీకోక నిజం చెప్పనా, రాముడికి నీమీద ఎప్పుడూ అటువంటి అభిప్రాయం లేదు. ఆ మాట ఎందుకన్నాడో తెలుసా, నిన్ను వేరొకరు ఎప్పుడూ వేలెత్తి చూపించకూడదని మావాడి తాపత్రయం.

కూళుంగా! నువ్వు ఇవ్వాళ చేసిన పతి సేవ వల్ల జెరిగిన గొప్పతనం ఏమిటో తెలుసా, ఇతఃపూర్వం పతివ్రతలైన భర్తని సేవించిన వాళ్ళందరి చరిత్రలను వక్కన పెట్టి, పతివ్రత అంటె సీతమ్మ అని నిన్ను చూపిస్తున్నారు. నీలాంటి కోడలు నా వంశానికి రావడం నా అదృష్టం. నీకు నేను ఇంక చెప్పడానికి ఏమిలేదమ్మ, నీకు అన్నీ తెలుసు, కాని మామగారిగా ఒక్క మాట చెబుతాను. అమ్మా! భర్త మాత్రమే దైవము అని తెలుసుకో " అన్నాడు.

తరువాత దశరథుడు విమానంలో ఊర్ధలోకాలకి వెళ్ళిపోయాడు.

అప్పుడు దేవేంద్రుడు " రామ! ఒకసారి మేము చచ్చి దర్శనం ఇస్తే, ఆ దర్శనం వృధా కూడదు. అందుకని ఏదన్నా ఒక వరం కోరుకో " అన్నాడు.

రాముడన్నాడు " నాకోసమని తమ యొక్క కొడుకులని, భార్యలని విడిచిపెట్టి ఎన్నో కోట్ల వానరములు, భల్లూకములు, కొండముచ్చులు యుద్ధానికి వచ్చాయి. అలా వచ్చిన వాటిలో కొన్ని మిగిలాయి, మిగిలిన వాటిలో కొన్నిటికి చేతులు తెగిపోయాయి, కొన్నిటికి కాళ్ళు తెగిపోయాయి, కొన్ని ఇంకా యుద్ధభూమిలో రక్తం ఓడుతూ పడున్నాయి, కొన్ని యమ సదనమునకు వెళ్ళిపోయాయి. మీరు నిజంగా నాయందు ప్రీతి చెందినవారైతే, యమ సదనమునకు వెళ్ళిన వానరములన్నీ బతకాలి, యుద్ధభూమిలో కాళ్ళు తెగిపోయి, చేతులు తెగిపోయి పడిపోయిన కోతులు, కొండముచ్చులు, భల్లూకాలు మళ్ళీ జవనత్వములతో పైకి లేవాలి. అవన్నీ యుద్ధానికి వచ్చేటప్పుడు ఎంత బలంతో ఉన్నాయో ఇప్పుడు మళ్ళీ అంతే బలంతో ఉండాలి. నీళ్ళందరూ ఎక్కడికి వెళ్ళినా అక్కడ చెట్లకి ఫలాలు ఫలించాలి, పువ్వులు పువ్వూయి, అక్కడ సుమ్మర్తిగా తేనె ఉండాలి, వాళ్ళు ఆగాదానికి ఎప్పుడూ మంచి నీరు ప్రవహిస్తూ ఉండాలి " అన్నాడు.

ఇంద్రుడు " తప్పకుండా నీకు ఈ వరాన్ని కటాక్షిస్తున్నాను "

వెంటనే యుద్ధ భూమిలో పడి ఉన్నవారు లేచి వచ్చారు, యమ సదనానికి వెళ్ళినవారు తిరిగి వచ్చేశారు. వానరులందరూ పరమ సంతోషాన్ని పొందారు.

ఆరోజు రాత్రి అక్కడ విభ్రమించారు, మరునాడు ఉదయం రాముడు విభీషణుడిని పిలిచి " నేను తొందరగా అయోధ్య చేరుకోవాలని అనుకుంటున్నాను. ఇక్కడినుంచి కాలి నడకన వెళితే చాలా సమయం పడుతుంది కనుక తొందరగా వెళ్ళడానికి ఏదన్నా ప్రయాణ సాధనం ఏర్పాటు అవుతుందా " అన్నాడు.

విభీషణుడు " మన దగ్గర పుష్పక విమానం ఉంది, ఉత్తర క్షణంలో మీరు అయోధ్యకి చేరిపోతారు. ఇన్ని కష్టాలు పడ్డారు కదా, సీతమ్మ లభించింది కదా, సీతమ్మ అభ్యంగన స్నానం ఆచరించి, పట్టు పుట్టం కట్టుకుని, నగలు అలంకరించుకుంది కదా, మీరు కూడా తలస్నానం చేసి, పట్టు పుట్టాలు కట్టుకుని, ఆభరణములను ధార్చి, నా దగ్గర బహుమతులు అందుకొని మీరు బయలుదేరితే నేను ప్రీతి పొందుతాను " అన్నాడు. అప్పుడు రాముడు " నా తమ్ముడైన భరతుడు అక్కడ జటలు పెంచుకొని, మట్టి పట్టిన వస్త్రం కట్టుకొని, నా పాదుకలని సింహాసనం మీద పెట్టి, నన్ను చూడాలని శోకిస్తు రాజ్యం చేస్తున్నాడు. ఆ భరతుడు స్నానం చెయ్యకముందు నేను స్నానం చెయ్యనా. భరతుడు పట్టుపుట్టం కట్టుకోకముందు నేను కట్టుకోన. భరతుడు ఆభరణాలు పెట్టుకోకముందు నేను పెట్టుకోన. నాకు తొందరగా భరతుడిని చూడాలని ఉంది " అన్నాడు.

విభీషణుడు వెంటనే పుష్పక విమానాన్ని ఏర్పాటు చేశారు, రాముడు ఆ విమానాన్ని అధిరోహించాక " మీరందరూ నాకోసం చాలా కష్టపడ్డారు, ఇక మీరు విశ్రాంతి తీసుకోండి. నేను బయలుదేరతాను....." అని చెబుతుండగా, అక్కడున్న వాళ్ళందరూ అన్నారు " మిమ్మల్ని విడిచిపెట్టి మేము ఉండలేము, మేము మీతో అయోధ్యకి వచ్చేస్తాము. మేము అళ్ళడ ఎక్కువ రోజులుండి మిమ్మల్ని ఇబ్బంది పెట్టము, మిమ్మల్ని కన్న కౌసల్యని ఒకసారి చూడాలని ఉంది, మీరు పట్టాభిషిక్తులై సింహాసనం మీద కూర్చుంటె చూడాలని ఉంది రామ " అన్నారు.

విశాల హృదయుడైన రాముడు నరే అనేసరికి అక్కడున్న వాళ్ళందరూ ఆ పుష్పక విమానంలోకి గబగబా ఎక్కారు. తరువాత ఆ విమానం ఆకాశంలోకి ఎగిరిపోయింది. అప్పుడు రాముడు సీతమ్మకి ఆ పుష్పక విమానం నుండి కిందకి చూపిస్తూ " సీత చూశావా, ఇదే నేను రావణుడిని పడగొట్టిన ప్రదేశం. అదిగో అది కుంభకర్ణుడు పడిపోయిన ప్రదేశం, అది నరాంతకుడు పడిపోయిన ప్రదేశం, ఇది హనుమ విరూపాక్షుడిని పడగొట్టిన ప్రదేశం. ఆ సముద్రంలో ఉన్న సేతువుని మేము వానరములతో కలిసి నిర్మించాము. ఇక్కడే మేమందరమూ కూర్చుని ఈ సముద్రాన్ని లంగా దాటుడం అని అనుకున్నాము. ఇదే కిష్కింద, ఇక్కడి నుంచే వానరులు అన్ని దిక్కులకి నీ జాడ కనిపెట్టడానికి బయలుదేరారు " అని చెప్పుంటే సుగ్రీవుడు గబగబా వచ్చి " రామ! మనం కిష్కింద మీద నుంచే వెళుతున్నాము కదా, నా భార్యలు తార, రుమ చూస్తుంటారు, వాళ్ళని కూడా ఎక్కించుకుందామ " అన్నాడు.

అప్పుడా పుష్పక్కాని కిందకి దింపారు. సుగ్రీవుడు వెంటనే వెళ్ళి తార, రుమలకి విషయాన్ని చెప్పి రమ్మన్నాడు. అప్పుడు తార మిగిలిన ఆడవారి దగ్గరికి వెళ్ళి " రండి, రండి, సుగ్రీవుడు జయాన్ని సాధించి రామ పట్టాభిషేకానికి వెళుతున్నారు. మంచి మంచి బట్టలు, ఆభరణాలు వేసుకుని అందరూ వచ్చెయ్యండి " అనింది. అప్పుడు వాళ్ళు మానవ కాంతలా కామరూపాలని పొంది, పట్టుపుట్టాలు, ఆభరణములు వేసుకుని, పుష్పక విమానానికి ప్రదక్షిణం చేసేసి, లోపలికి ఎక్కి " సీతమ్మ ఎక్కడ? సీతమ్మ ఎక్కడ? " అని అడిగారు.

" ఆవిడే సీతమ్మ " అని చూపిస్తే అందరూ వెళ్ళి ఆమెకి నమస్కరించారు. అప్పుడు సీతమ్మ వాళ్ళందరినీ సంతోషంగా కౌగిలించుకొని, పలకరించింది.

మళ్ళీ రాముడన్నాడు " సీత! అదే ఋష్యమూక పర్వతం, అక్కడే నేను సుగ్రీవుడు కలుసుకున్నాము. అది శబరి యొక్క ఆశ్రమం. అక్కడున్న చిక్కటి వనంలోనే కబంధుడిని చంపాను. చూశావ సీత, అది మనం ఉన్న పంచవటి ఆశ్రమం, ఇక్కడే రావణుడు నిన్ను అపహరించాడు " అని రాముడు చెబుతుంటే సీతమ్మ గబుక్కున రాముడి చెయ్య పట్టుకుంది.

కొంతముందుకి వెళ్ళాక " అదే అగస్త్య మహర్షి ఆశ్రమం, ఇక్కడే అగస్త్యుడు నాకు వరాన్ని సంపాదించి ఇచ్చాడు. అక్కడ కనపడుతున్నది సుతీక్షణుడి ఆశ్రమం. అక్కడ కనపడుతున్నది చిత్రకూట పర్వతం, ఇక్కడే మనం తిరుగుతూ ఉండేవాళ్ళము " అన్నాడు.

అలా ఆ పుష్పకం కొంత ముందుకి వెళ్ళాక వాళ్ళకి భారద్వాజ మహర్షి యొక్క ఆశ్రమం కనపడింది. అప్పుడు ఆ పుష్పక్కాని అక్కడ దింపి, భారద్వాజుడికి నమస్కరించారు. అప్పుడు భారద్వాజుడు " రామ! నేను నా తపశక్తితో అన్ని కాలములయందు నీ గురించి తెలుసుకుంటున్నాను. నువ్వు రావణ సంహారం చెయ్యడం కూడా నాకు తెలుసు. ఇవ్వాళ ఒక్క రాత్రి నా దగ్గర ఉండి, విశ్రాంతి తీసుకొని, నా ఆతిథ్యం తీసుకొని బయలుదేరు " అన్నాడు.

అప్పుడు రాముడు హనుమంతుడిని పిలిచి " హనుమ! నువ్వు ఇక్కడినుంచి బయలుదేరి వెళ్ళి, గంగానది ఒడ్డున శృంగిభేరపురంలో గుహుడు ఉంటాడు, ఆతను నాకు మిక్కిలి స్నేహితుడు. ఈ గుహుడికి నా క్షేమ సమాచారం చెప్పి, పట్టాభిషేకానికి రమ్మని చెప్పు. తరువాత అక్కడినుంచి బయలుదేరి అయోధ్యలో అందరూ కుశలంగా ఉన్నారా అని కనుక్కొని నందిగ్రామానికి వెళ్ళి, నేను తిరిగొస్తున్నాను అని భరతుడికి చెప్పి, ఆయన ముఖకళేళకు గమనించు. భరతుడి ముఖంలో ఏదన్నా కొంచెం జెంగ నీకు కనపడితే వెంటనే వెనక్కి వచ్చెయ్యి. ఇంక నేను అయోధ్యకి రాను, భరతుడు అయోధ్యని పాలిస్తాడు. ఈ విషయాన్ని నువ్వు జాగ్రత్తగా కనిపెట్టి తిరిగిరా " అన్నాడు.

వెంటనే హనుమంతుడు అక్కడినుంచి బయలుదేరి గుహుడిని కలుసుకొని, ఆయనని పలకరించి, రాముడు చెప్పిన విషయాన్ని చెప్పాడు. తరువాత అక్కడినుంచి బయలుదేరి వెళ్ళి భరతుడిని కలుసుకొని, రాముడు పడిన కష్టాలు, సీతాపహరణం, రావణ వధ మొదలైన విషయాలని వర్ణించి చెప్పాడు. హనుమంతుడి మాటలు విన్న భరతుడు చాలా సంతోషించాడు.

మరునాడు ఉదయం రాముడు బయలుదేరబోయేముందు భారద్వాజుడు అన్నాడు " నీ ధర్మానుష్ఠానికి నాకు ప్రీతి కలిగింది రామ. నీకొక వరం ఇస్తాను, ఏదన్నా కోరుకో " అన్నాడు.

అప్పుడు రాముడు " వానరములు ఎక్కడ ఉంటాయో అక్కడ ఫలసంవృద్ధి ఉండాలని నేను కోరాను. ఇప్పుడు ఇక్కడినుంచి 3 యోజనముల దూరం వరకూ అయోధ్యకి ప్రయాణిస్తాయి. ఆ మార్గంలో కూడా చెట్లన్నీ ఫల పుష్పభరితములై, తేనెవట్టలో తేనెలు కారుతూ ఉండాలి " అని అడిగాడు.

తరువాత భరద్వాజుడి దగ్గర సెలవు తీసుకొని పెద్ద కోలాహలంతో నందిగ్రామానికి రాముడు చేరుకున్నాడు.

అప్పుడు భరతుడు తన సైనికులతో " రాముడు వచ్చేస్తున్నాడు, అయోధ్యలో ఉన్న తల్లులని తీసుకురండి, రథాలని తీసుకురండి, పెద్దవాళ్ళని తీసుకురండి, అందరినీ అయోధ్యకి రమ్మనండి. అంతటా పసుపు నీరు, గంధపు నీరు జల్లించండి. దివ్యమైన ధూపములు వెయ్యండి. అయోధ్యలో రాముడిని నందిగ్రామం నుంచి అయోధ్యకి పట్టాభిషేకానికి తీసుకువెళదాము " అని భరతుడు ఆజ్ఞాపించాడు. రాముడు వచ్చేస్తున్నాడన్న విషయం తెలుసుకున్న అయోధ్య వాసులు పరుగు పరుగున నందిగ్రామానికి వచ్చారు.

రాముడు పుష్పక విమానం నుంచి కిందకి దిగగానే భరతుడు పరిగెత్తుకుంటూ వెళ్ళి అన్నగారి పాదాలకి పడుకుని ఏడ్చాడు. ఇది చూసి సుగ్రీవ విభీషణులు కన్నుల నీళ్ళు కారాయి. వెంటనే భరతుడు సుగ్రీవుడిని కౌగిలించుకొని " ఇంతకాలముండు మేము నలుగురము, ఇవ్వాళ్ల నుంచి మనం అయిదుగురము అన్నదమ్ములము సుగ్రీవ " అన్నాడు. తరువాత అళ్ళడున్న

సాకి గెడ్డ తెగిపోయిన రోడ్ వంతెన

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఇటీవల కురిసిన భారీ వర్షానికి పార్వతీపురం మండలంలో సాకిగెడ్డ కు వరద ఉధృతి ఎక్కువవుతుండడంతో పొంగి పొర్లుతోంది. పార్వతీపురం పట్టణానికి ఆనుకొని 10 కిలోమీటర్ల దూరంలో పుట్టూరు - లచ్చిరాజుపేట గ్రామాల మధ్య ఉన్న సాకిగడ్డ గత కొద్దిరోజులుగా పొంగి పొర్లుతుంది. వర్షాలు భారీగా కురుస్తుండడంతో ఏజెన్సీ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీరు ఉధృతికి సాకి గెడ్డకు వరద ఉధృతి ఎక్కువైంది. దీంతో పుట్టూరు లచ్చిరాజుపేట గ్రామాల మధ్య ఉన్న సాకిగడ్డ పొంగుతుండడంతో దాదాపు 45 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇక సాకిగడ్డ పొంగి ప్రవహిస్తుండడంతో వరద నీరు చుట్టుపక్కల ఉన్న వందల ఎకరాల పొలాల్లోకి చేరుతోంది. దీంతో వందల ఎకరాల పంటలు నీట మునిగాయి. శనివారం పార్వతీపురం మండలం జెడ్ పి టి సి భర్త వై సి పి నాయకులుబలగ నాగేశ్వరావు తెగిన వంతెనను శనివారం పరిశీలించారు.సాకిగెడ్డ పొంగిప్రవహిస్తుండడంతో ప్రధాన రహదారి వంతెన తెగిపోవడం తో అటూ ఇటూ రాకపోకలు బంద్ అయ్యాయి. ఎమెర్జెన్సీ టైమ్ లో వెళ్తున్న అంబులెన్స్ లు కూడా ఆగిపోతున్నాయి. ఇతర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

9న ఆదివాసీ దినోత్సవం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఈ నెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఓ.ఆనంద్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఏర్పాట్లపై శనివారం పార్వతీపుం ఐటిడిఏ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. సీతంపేటలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. పార్వతీపురం లోనూ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ భావన, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా మలేరియా అధికారి కె.పైడిరాజు, డిఎస్పీ ఏ.సుభాష్, జిసిసి డిఎం ఉరిటి మహేంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి వై.సత్యం నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సాధ్యమైనంత త్వరలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

పార్వతీపురం మన్యం/భామిని, కాట్రగడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటిసారిగా జిల్లాలోని భామిని మండలం కాట్రగడ్డ వద్ద వంశధార హెడ్ రెగ్యులేటరి సైడ్ వియర్, నేరేడి బ్యారేజ్ ప్రతిపాదిత ప్రాంతాన్ని శనివారం పరిశీలించారు. వి.ఆర్.వంశధార ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటర్ వద్ద నీటి నిల్వ సామర్థ్యం, సాగునీటి ఆయకట్టు, సర్ ప్లస్ వాటర్ మళ్లింపు, సాగునీటి వనరులు, తదితర వివరాలను మ్యాప్ ద్వారా పర్యవేక్షక ఇంజనీరు దోల తిరుమల రావు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా పూర్తి అవగాహన కలిగేందుకు జిల్లా లో పర్యటించడమైనదని తెలిపారు. అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పనులు జరిగేందుకు కృషి చేస్తున్నారు. అనంతరం నేరేడి బ్యారేజ్ నిర్మాణ ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రాజెక్ట్ పనులు చేపడితే భూసేకరణ , వ్యయం విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రా, ఒడిస్సా ట్రిబ్యునల్ తీర్పు అనుకూలంగా వచ్చిందని, ఒడిశా ప్రభుత్వం సహకరిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కోర్టు కేసులు పరిష్కారం కాగలవని పేర్కొన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటకి ముందుగానే సాగు నీరందించామన్నారు. ప్రతీ నీటి బొట్టును వినియోగించుకొని జిల్లాను సస్యశ్యామలం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఏ ఒక్క రైతు ఇబ్బందికి గురి కాకూడదు అన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు విశ్వసరాయి కళావతి, రెడ్డి శాంతి, చీఫ్ ఇంజనీర్ ఎస్. సుగుణాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్ డోల తిరుమల రావు, కార్యనిర్వాహణ ఇంజనీర్ పి.సుధాకర్ , ఆర్డీవో కే.హేమలత, డీ ఎస్ పీ శ్రావణి, ఈ ఈ రామ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి ఇది తొలిమెట్టు

విజయనగరం: ప్రభుత్వం ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత వృద్ధిలోకి రావాలని జిల్లాపరిషత్ చైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. అభివృద్ధికి ఇది తొలిమెట్టుగా భావించి, అందివచ్చే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. డిఆర్డిఏ, సీడాప్ ద్వారా హొటల్ మేనేజ్మెంట్లో శిక్షణ పొందిన 116 మందికి, స్థానిక డిఆర్డిఏ సమావేశ మందిరంలో శనివారం సర్టిఫికేట్లను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, యువతకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పారు. ప్రతీఒక్కరూ చదువుకొనేవిధంగా అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, విద్యాదీవెన తదితర పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. అలాగే యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చుచేసి నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు చేసేందుకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నాయని అన్నారు. ఆత్మ గౌరవంతో, యువత తమ కాళ్లమీద తాము నిలబడేటట్లు చేసేందుకు ఇలాంటి అత్యుత్తమ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఇలాంటి శిక్షణ పొందినవారంతా, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేస్తే, వృద్ధిలోకి రావడం అసాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. తాము అభివృద్ధి చెందడం ద్వారా, ఇతరులకు స్ఫూర్తినివ్వాలని కోరారు. మనస్ఫూర్తిగా ఇష్టపడి ముందుకు వచ్చిన వారిని మాత్రమే శిక్షణకు ఎంపిక చేయాలని, వారికే ముందుగానే అన్ని విషయాలూ కూలంకషంగా వివరించాలని అధికారులకు ఛైర్మన్ సూచించారు.

డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ, సీడాప్ సహకారంతో 116 మందికి ఎల్జజిఎం శిక్షణా సంస్థ ద్వారా టిటిడిసిలో హొటల్ మేనేజ్మెంట్ కోర్సులో 90 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. వీరిలో 112 మందికి విశాఖపట్నంలోని దసపల్లా, బీచ్ వ్యూ, గ్రాండ్బే, పామ్బీచ్ తదితర ప్రముఖ హొటళ్లలో ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ప్రారంభ వేతనం రూ.10వేలు అని, ఏఎఫ్, ఇతర సౌకర్యాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఉద్యోగాల్లో చేరిన 3 నెలలు వరకు డిఆర్డిఏ, సీడాప్ కూడా వీరిని పర్యవేక్షిస్తాయని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంచుకున్న అంశానికి సంబంధించిన విషయాలే కాకుండా, కంప్యూటర్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను నేర్పించడం జరుగుతుందని వివరించారు. శిక్షణా కార్యక్రమాన్ని ఎన్ఆర్ఎడి బృందాలు కూడా నిరంతరం పర్యవేక్షిస్తాయని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులు స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ముందుకు వస్తే, వారికి అన్నివిధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

శిక్షణ పొంది, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు కె.లక్ష్మీనారాయణ, స్వామి మాట్లాడుతూ, తమకు మూడు నెలలపాటు మంచి శిక్షణ అందించి, జీవనోపాధికి మార్గం చూపారని అన్నారు. శిక్షణలో వివిధ అంశాలను వివరించి, తమలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని చెప్పారు. అత్యుత్తమ శిక్షణ అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హొటల్ మేనేజ్మెంట్ శిక్షణ ఇచ్చిన ఎల్జజిఎంఎం అధ్యక్షులు బి.జ్యోతి మాట్లాడుతూ, డిఆర్డిఏ సంపూర్ణ సహకారంతో వీరికి శిక్షణను విజయవంతంగా పూర్తి చేయగలిగామని చెప్పారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా, వారిని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్ వెంకటలక్ష్మి, డిఆర్డిఏ జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్టిన్ లూథర్, ఇతర అధికారులు, సిబ్బంది, శిక్షణా సంస్థలు, హొటల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కరోనా బారిన పడిన ప్రతి 8 మందిలో ఒకరిపై ఈ వ్యాధి దీర్ఘకాలిక ప్రభావం

లండన్: కరోనా బారిన పడిన ప్రతి 8 మందిలో ఒకరిపై ఈ వ్యాధి దీర్ఘకాలిక ప్రభావం చూపుతోందట. శ్వాసకోస సమస్యలు, నీరస, రుచి, వాసన తెలియకపోవడం వంటి వ్యాధి లక్షణాలే కనిసం ఒక్కటైనా వారిని చాలాకాలం బాధిస్తున్నట్లు లాన్సెట్ జర్నల్ విడుదల చేసిన తాజా సర్వే పేర్కొంది. కరోనాపై ఇప్పటిదాకా చేసిన అత్యంత సమగ్రమైన సర్వేల్లో ఇదొకటని చెప్తున్నారు. నెదర్లాండ్స్‌లో 76,422 మందిపై 2020 మార్చి 20 నుంచి 2021 ఆగస్టు దాకా సర్వే జరిపారు. అప్పటికి వ్యాక్సీన్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. కరోనాకు సంబంధించిన 23 రకాల లక్షణాలపై ఈ వ్యవధిలో వారి నుంచి 24 సార్లు వివరాలను సేకరించారు. 21 శాతం మంది తమకు కరోనా నిర్ధారణ అయిన తొలి 5 నెలల్లో వాటిలో ఒక్కటి, అంతకంటే ఎక్కువ లక్షణాలు కనిపించాయని చెప్పారు. 12 శాతానికి పైగా, అంటే ప్రతి 8 మందిలో ఒకరు తాము దీర్ఘకాలిక లక్షణాలతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. అయితే ఇలాంటి వారినుంచి ఇతరులకు కరోనా వైరస్ సోకడం లేదని సర్వేలో తేలడం విశేషం. ఈ విషయంలో మరింత లోతుగా పరిశీలన జరిపేందుకు మరింత సమగ్రమైన డేటా అవసరం చాలా ఉందని నెదర్లాండ్స్‌లోని గ్రొనింజెన్ వర్సిటీ ప్రొఫెసర్ జుడిత్ రొస్మల్రన్ అన్నారు.

స్వాతంత్ర భారతంలో కార్మిక వర్గ సాధనకై ఐక్యంగా కదలాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్య భారతంలో కార్మిక వర్గ రాజ్య సాధనకై ఐక్యంగా కదలండని సామూహిక జన జాగరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండని! పార్వతీపురం మన్యం జిల్లా సిఐటియు అధ్యక్షులు గొర్లి వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంగనవాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన నిర్వాహకులు, మున్సిపల్ కార్మికులు,ఆటో డ్రైవర్స్ ఎఫ్ఎ కళాశిలు ఏపీఎస్ఆర్టీసీ కళాశిలతో కలసి సమావేశాలు ఏర్పాటు చేసి కరపత్రం పంపిణీ చేసారు.ఈ సందర్భంగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో దేశంలో మెజార్టీ ప్రజానీకానికి స్వాతంత్రోద్యమ ఫలాలు దక్కలేదని అన్నారు.1991 నుండి కేంద్రంలోని వివిధ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ,సరళీకరణ విధానాలు సామాన్య కార్మికులను,ప్రజానీకపు జీవితాలను మరింత దిగజార్చాయని ప్రత్యేకించి మోడీ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు పెద్ద సమస్యలు ఎదుర్కొంటున్నారని గతంలో ఎప్పుడూ లేనంత విధంగా నిరుద్యోగం పెరిగిందని ప్రజలపై ధరల భారాన్ని వేసారని జిఎస్టీ, నోట్లురద్దు వంటి ప్రమాదకరమైన చట్టాలు తీసుకొచ్చారని అన్నారు.కావున తేది 8 ఉదయం 10 గంటలకు పాతబస్టాండ్ నుండి ఎపిఎస్ ఆర్ టి సి కాంప్లెక్సు వరకు జరుగు ప్రదర్శను జయప్రదం చేయాలని,తేది:14 సాయంత్రం 6 గంటలనుండి రాత్రి 12 గంటలవరకు నాలుగురోడ్డు కూడలివద్ద జనజాగణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.లిళ కార్యక్రమంలో జొన్నాడ విజయలక్ష్మి ,గౌరమని, రాజేశ్వరి,గౌరీ,రామకృష్ణ,గాంధీ, ప్రసాదు,మౌళి,వెంకటరమణ, పద్మజ్యోతి,లక్ష్మి వివిధ రంగ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశభక్తి గీతాలపై జిల్లా స్థాయి పాటల పోటీ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఆజాది కా అమృతమహోత్సవాల్లో భాగంగా ఆరో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాలపై జిల్లా స్థాయి పాటలు పోటీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ పాటల పోటీ కార్యక్రమానికి జిల్లాలో 15 మండలాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి మండలం నుండి ఎంపిక చేసిన ముగ్గురు విద్యార్థులు చొప్పున 45 మంది ఈ పోటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ%శ% రోజున బహుమతి ప్రధానం ఉంటుందని జిల్లా విద్యాధికారి పి. బ్రహ్మజీరావు తెలిపారు. ఈ దేశభక్తి పాటలు పోటీ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మజీరావు, సహాయ సంచాలకులు సుమభాను మరియు పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు సంగీత ఉపాధ్యాయులున్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.

అమృత్ సరోవర్ పనులు పరిశీలించిన కలెక్టర్

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మక్కువ మండలం కన్నంపేట గ్రామంలో అమృత్ సరోవర్ పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. శనివారం పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆ ప్రాంతం పూర్తి ఆహ్లాదకరంగా ఉండాలని ఆదేశించారు. గ్రామస్తులు ఇందులో భాగస్వాములై ప్రతి నిత్యం సుందరంగా ఉండేందుకు సహాయపడాలని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు అమృత్ సరోవర్ వినియోగదారుల సభ్యులుగా ఏర్పడి శారీరక, మానసిక ప్రశాంతతకు నిలయంగా మార్చాలని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్ చేయుటకు, యోగా సాధనకు, చిన్ననాటి స్నేహితులు కూర్చుని ఆనందంగా మాటలు చెప్పుకొనుటకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు చక్కని వేదికగా తయారు చేయాలని సూచించారు. దాతల సహకారం తీసుకుని కూర్చునుటకు వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం వల్ల సాయంత్రం పూట ప్రశాంత వాతావరణంలో కొద్ది సేపు గడిపే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఆగష్టు 15న జెండా వందనం చేయాలని ఆయన కోరారు. ఉగాది, వన భోజన కార్యక్రమాలు, ఇతర వేడుకలు నిర్వహించుటకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. గ్రామంలో చక్కని ప్రదేశం ఆవిష్కృతం అవుతుందని, దానిని గ్రామస్తులు శ్రద్ధతో పరిరక్షించుకోవాలని ఆయన చెప్పారు.

రీసర్వే పనులు పరిశీలన: మక్కువ మండలంలో జరుగుతున్న రీ సర్వే పనుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. నిర్దేశిత సమయంలో పూర్తి కావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. రీ సర్వే పూర్తి వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ.సూర్యనారాయణ, ఎం.పి.డి.ఓ పి.దేవకుమార్, ఎం.ఇ.ఒ జి.శ్రీనివాస్, ఏపిఒ ఎస్.ఈశ్వరమ్మ, ఆర్.ఐ ఎన్. సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవం పేరుతో కోట్ల రూపాయిలు ప్రజాధనం వృధా

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఆదివాసీ దినోత్సవం పేరుతో కోట్ల రూపాయలు ప్రజా ధనం వృధా చేస్తున్నారని ఏపీఏపీ జిల్లా నాయకులు అల్లంగి మహేష్ బాబు ఆరోపించారు శనివారం అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు :ఆదివాసీ దినోత్సవం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం వలన కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందన్నారు,ఆదివాసీ ప్రజలు, యువత, విద్యార్థులు కోరుకునేది ఒక రోజు నాడు మాత్రం గా నిర్వహించే ఆదివాసీ దినోత్సవం కాదని, నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి కావాలని కోరుతున్నారని అన్నారు, ఇప్పటికి కొన్ని గిరిజన గ్రామాల్లో రేకుల షెడ్డు లో తరగతులు నిర్వహిస్తున్నారని, ముంచంగి పుట్టు జూనియర్ కళాశాల లో మహిళా విద్యార్థులకు వసతి గృహం ఇప్పటివరకు నిర్మింపలేదని, దీనిపై ఆరకు ఏం. ఎల్. ఏ గారి దృష్టికి, స్థానిక ప్రాజెక్ట్ అధికారి గారికి విన్నవించిన ఫలితం సూన్యం అన్నారు,గిరిజన విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యను అందించే జెన్స్ అవైలబుల్ స్కీమ్ రద్దు చెయ్యటం వల్ల వేల మంది విద్యార్థులు చదువు ప్రభుత్వకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు,ఒక్క రోజు కార్యక్రమం కోసం కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేసే బదులు, కొన్ని గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయలు కల్పించవచ్చు అన్నారు, ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి గారు పాడేరు వస్తున్న సందర్భంగా గిరిజన ప్రాంతంలో స్పెషల్ డి.ఎస్సి ప్రకటించాలని, అలాగే ఎస్.టి, ఎస్. సి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ, ఎస్. టి, ఎస్. సి సబ్ ప్లాన్ నిధులు గిరిజన ప్రాంతం అభివృద్ధికి ఉపయోగించేలా సృష్ట మైన హామీలు గిరిజన ప్రాంత ప్రజలకు ఇవ్వాలని ఏపీఏపీ అల్లూరి సీతా రామరాజు జిల్లా తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమం విద్యార్థి నాయకులు గెమ్మెలి. కళ్యాణ్, బిసాయి. కామరాజు, పి. ఉపేంద్ర, కిముడు. మల్లేష్,బుజ్జి బాబు..సీసా సత్తి బాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు

ఆండాళమ్మ కాలేజ్ ప్రిన్సిపాల్ కంటిమహంతి గుండెపోటుతో మృతి

రాజవొమ్మంగి, (విశాఖ సమాచారమ్): అండాళమ్మ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కంటి మహంతి రమణమూర్తి (59) గుండెపోటుతో మృతి చెందారు. విద్యారంగంలో ఎన్నో సేవలు అందించిన రమణమూర్తి మృతి తెరని లోటని అండాలమ్మ కాలేజ్ మరియు పాలు లు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరిచారు. రమణమూర్తి టిఎస్ ఆర్ - టిబికే కళాశాల, సైదా కళాశాల ప్రిన్సిపాల్ గా మరిన్ని కాలేజిలో ప్రిన్సిపాల్ గా పనిచేసి, కళాశాల యజమానులతో పాటు ఇటు విద్యార్థిని విద్యార్థులతో మంచి సన్నిహితంగా విద్యను అభ్యసించడం తోపాటు జీవిత విధానాన్ని రూపకల్పన చేయడంలో దిట్ట అంటూ ఎన్నో కళాశాలల్లో ప్రిన్సిపాల్ గా పని చేసినటువంటి గాజువాక నియోజకవర్గం లో తుంగా లం , లోకాడ మునసబు స్వర్ణీయ కంట మహంతి నారా యణ రావు కుమారుడు కంటిమహంతి రమణమూర్తి చేసిన సేవలు మరువలేనివి అని పలువురు ఆవేదన వ్యక్తపరిచారు. రమణమూర్తి అంత్యక్రియలు శనివారం తోకాడ నృశాన వాటికలో జరుగున కార్యక్రమానికి ఆయన కుటుంబ సభ్యులతోపాటు, పలు కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్, విద్యార్థిని, విద్యార్థులు, పలువురు రాజకీయ నాయకులు తదితరులు ఈ అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం : కార్పొరేట్ స్వాతి దాస్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ తొమ్మిది వ వార్డు సంజయ్ గాంధీ కాలనీలో గల సామాజిక భవనం వద్ద శనివారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 9 వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలతో కలిగే ప్రయోజనాలపై బాలింతలకు అవగాహన కల్పించి పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడంలోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉమ్మిడి దాస్, అంగన్వాడీ కార్యకర్తలు వై.కృష్ణవేణి, కె. రాధా, జె. విజయ లక్ష్మి, పి. కనకమాలక్ష్మి, సచివాలయం మహిళా పోలీసులు ఎ .ఉర్మిళ, ఎల్. హర్షిత, జె .స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను పార్టీ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్న వైసిపి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తమ పార్టీ కార్యకర్తలను సానుభూతి పరులను గ్రామాల్లో పట్టణాల్లో వాలంటీర్లుగా నియమించు కున్నారని దాదాపు 3 లక్షల మందిని వైసిపి కార్యకర్తలను వాలంటీర్లు గా నియమించి రాష్ట్రంలో స్వార్థ రాజకీయాల కోసం పార్టీ సేవకే వాలంటీర్లను బలి చేస్తున్నారని మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. శనివారం స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న తెలుగుదేశం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సామాజిక పింఛన్లు పంపిణీ సంక్షేమ పథకాలకు ఎంపిక చేసే బాధ్యతను అప్పగించిందని వీరికి ప్రతినెలా 5000 రూపాయలు గౌరవ వేతనం అవార్డుల పేరుతో నగదు పంపిణీ చేస్తున్నారని ప్రభుత్వ ఖర్చుతో పార్టీ జెండాలు మోయిస్తూ వారిని తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ ఏట 4000 కోట్లు దుర్వినియోగం చేస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. ఎన్నికల్లో వైసీపీకి ఓటు వెయ్యకపోతే సంక్షేమ పథకాలు పెన్షన్లు రద్దు చేస్తామని లబ్ధిదారులను వాలంటీర్లు బెదిరిస్తున్నారని ముఖ్యమంత్రి మంత్రుల సభలు సమావేశాలకు వాలంటీర్లను ఇంటింటికి పంపి ఉపయోగించుకుంటున్నారని రానున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున వీరు ద్వారా నగదు పంపిణీ చేయించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రజాళిక రూపొందిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తుందని నాగ జగదీష్ అన్నారు. వాలంటీర్లు వల్ల ఎన్నికైన ఎంపీటీసీ సర్పంచులు జడ్పీటీసీలు తుడకు ఎమ్మెల్యేలు ఎంపీలు కూడా సమావార ఇవ్వకుండా వీరే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని నాగ జగదీశ్ అవేదన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా పరిణమించిందని ఫ్యాక్షనిజం తలకెక్కించుకున్న నియంత పాలనలో ప్రజాస్వామ్యం రాజ్యాంగ మానవీయ విలువలకు ప్రాధాన్యత లేదని నాగ జగదీష్ మండిపడ్డారు. జగన్ రెడ్డికి వ్యాపార ధోరణి తో వాలంటీర్లకు సాక్షి పేపర్ కొనుగోలు కోసం ప్రతి వాలంటరీ కు 200 రూపాయలు చెల్లించుటకు ప్రభుత్వం జీవో జారీ చేశారని సుమారు 3లక్షల మంది వాలంటీర్లకు ప్రతినెల 200 వందల చొప్పున 5.50 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ముఖ్యమంత్రి ప్రతి పథకానికి జగనన్న పేరుతో ప్రజలను వంచిస్తున్నారని విమర్శించారు. కొందరు వాలంటీర్లు అరాచకానికి ఆగడాలకు అంతు లేదని మహిళలపై లైంగిక వేధింపులు అత్యాచారాలకు పాల్పడం ఇసుక అక్రమ రవాణా వృద్ధుల పెన్షన్ సొమ్ము కాజేయడం అక్రమ మద్యం తరలించడం పింఛన్ మామూలు వసూలు చేయడం భాళీగా ఉన్న స్థలాలను ఆక్రమాలకు ప్రోత్సహించడం పింఛన్ ఇవ్వలేదని అడిగిన వారిపై దాడులు చేయడం వంటి చర్యలతో ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ వ్యవస్థగా ఏర్పడ్డారని ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గొల్లపల్లి శ్రీరామ్మూర్తి జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ మండల పార్టీ అధ్యక్షుడు గోకివాడ కోదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీఎంసీ 2వ వార్డు సమ్మిశాని పేట గ్రామంలో నూతన బోర్లు ఎర్పాటు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 2వ వార్డు ఇంచార్జి శిల్పా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నమ్మివాని పేట కాలనీలో నూతన బోరు వెయ్యడం జరిగింది. మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ రావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ వార్డులో త్రాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడ కూడదని సుమారు వార్డులో 20 నూతన బోర్లు మంజూరు చేయడం జరిగింది. వార్డు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న అవంతి శ్రీనివాస్ రావుకి మరియు వార్డు ఇంచార్జి శిల్పా కరుణాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్పా వంశీ రెడ్డి ,కొయ్య రాంబాబు, యువజన అధ్యక్షులు కొండపు సూరిబాబు, సరగడ వాగి రెడ్డి , మునకాల అదినారాయణ ,తెడ్డపు అప్పలరాజు, బూర రామారావు, చిల్ల ప్రమీల ,తదితర స్థానిక నాయకులు, యువత పాల్గొన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

తెందరు వ్యక్తుల కొరకు SANDT_WAT_VPT_RNDYARD పని పేరు: విశాఖపట్నం పోర్టు ట్రస్టు (VPT) నందలి నాలుగు ప్రదేశములు (R&D యార్డు యొక్క వార్డు, పామ్, సిల్టర్ & పామ్ వన్) వద్ద ఎల్జైనర్ బంకర్ లాకింగ్ (ELI) సిస్టమ్ కంగియున్న ఆధునిక రోలర్ సీక్రెటింగ్ గేట్స్‌కు పని నిలువ కాలం పాటు మెయింటెనెన్స్ చేయుట.

ప్రారంభ బిడ్డింగ్ ₹ 51,75,000/-, బయానా: ₹ 1,03,500/-, పిందరు కాబట్టుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 300 రోజులు.

డాక్యుమెంట్ ప్రారంభ తేదీ: 09.08.2022, పిందరు మరియు బిడ్ మరియు సమర్పించు 23.08.2022 కు 1500 గంటలకు

ఈ పిందరునకు మాత్రమే లభ్యత అనుమతించిన మరియు సమ్మతి లభ్యి మాత్రమే ఆధారి లంబించబడి తిరస్కరించబడు.

పై ఇ-పిందరునకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-పిందరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమవు.

సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ & విరాజిత బంకర్లు, వాల్తేరు

PR-357/N/22-23

గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తున్న వైసీపీ

పాడేరు, (విశాఖ సమాచారమ్): గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనేతరులకు అనుకూలంగా నివాస హక్కులు గా పాజిషన్ సర్టిఫికెట్ జీవో ని వెంటనే రద్దు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మరం శాంతకుమారి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. శనివారం అల్లూరి సీతా రామరాజు జిల్లా, పాడేరు :బీజేపీ జిల్లా కార్యాలయం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ అధ్యర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ గిరిజన చట్టాలను అమలు చేసే విషయం లో జగన్ సర్కార్ ధ్వంద వైఖరి అవలంబిస్తుందని ధ్వజమెత్తారు, గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చెయ్యటం అంటే ఇక్కడ ఉన్న పెసా,1/70 చట్టాలను అతిక్రమించడమే అవుతుందన్నారు, ఇప్పటికే ఇక్కడ ఉన్న వైసీపీ ఏం.ఎల్.ఏ లు, ఉన్నతాధికారులు చొరవతో గిరిజనేతరులు ఏజెన్సీ వ్యాప్తంగా అక్రమంగా బహుళ అంతస్తులు, మసీదులు వంటి నిర్మాణాలు చేపట్టారని అన్నారు,బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసు ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలోని గిరిజనుల హక్కులు, చట్టాలు పరిరక్షించాల్సిన పాలకులే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు, పేదలందరికీ ఇల్లు పథకం లో భాగంగా షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు ఇంటి నిర్మాణానికి సెంటున్నర స్థలానికి పాజిషన్ సర్టిఫికెట్ లు జారిచేయ్యాలని, ఈ ఏడాది జూన్ నెల 14 న సిఎంవో అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు ఉత్తర్వులు జారిచేసారు, ఇదిలా ఉండగా ఇటీవల చింతూరు ముంపు మండలాల్లో పర్యటించిన జగన్ మోహన్ రెడ్డి గారు, గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులకు భూమి పై హక్కు ఉండదని ఒక సందర్భం లో పేర్కొన్నారని అన్నారు,ఒక సారి గిరిజన ప్రాంతం లో గిరిజనేతరులకు భూమి పై హక్కు లేదంటూనే, మరో వైపు గిరిజన నేతరులకు భూమి ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చెయ్యడం, వైసీపీ ప్రభుత్వ రెండు నాల్కల ధోరణి తో ధ్వంద వైఖరిని విదాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గిరిజనేతరులకు అనుకులంగా ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు,గిరిజన హక్కులు, చట్టాలకు తూట్లు పొడుస్తూ, గిరిజన గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ ఏ విధంగా వైసీపీ ప్రభుత్వం పాడేరు లో అదివాసీ దినోత్సవం నిర్వహిస్తుందని ప్రశ్నించారు,వైసీపీ ఏం.ఎల్.ఏ లు, ఏం.పి పీటీపై గిరిజన ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరం శాంత కుమారి, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కురుస రాజారావు , బీజేపీవం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ రావు, బీజేపీవం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, బీజేపీ సీనియర్ నాయకులు సెనుమాక రవికుమార్, బీజేపీ మండల పాంగి రవిచంద్ర, గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కె అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్ బాధితులను కలిసిన ఎంఎల్సీ బృందం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐ సి ఎం ఆర్), డాక్టర్ లోకేష్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల చైన్లు బృందం అనకాపల్లిలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బ్రాండిక్స్ గ్యాస్ లీక్ బాధితులను ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల ఆరోగ్యం గురించి, గ్యాస్ లీక్ అయిన తరువాత వారికి కలిగిన ఇబ్బందులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రమాదం జరిగిన బ్రాండిక్స్ ప్రాంగణంలో గల సీడ్స్ లోని గ్యాస్ లీక్ అయిన ప్రదేశాన్ని తనిఖీ చేశారు. ఈ నెల 2వ తేదీ గ్యాస్ లీక్ కు గల మూలాలను గూర్చి పరిశోధించారు.

ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రాధాన్యతా క్రమంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని ఇందుకు ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం కేటాయించింది అని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. కసింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది.ఎంపిపి కలగా లక్ష్మి, గున్నయ్య నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమానికి ముందే ప్రజాప్రతినిధులు సమస్యను గుర్తించాలని అన్నారు..వాటి పరిష్కారానికి వారే చొరవ తీసుకోవాలని చెప్పారు. ఇప్పటికే తాను తాళ్ళపాలెం, జే.తుని, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటించానని, ఆయా ప్రాంతాల్లో ప్రధానంగా మురికి కాలువల సమస్య అధికంగా వుందని అన్నారు..సచివాలయంను ఒక యూనిట్ గా తీసుకుని రోడ్లు, మురికి కాలువల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. నాడు-నేడు కింద పాఠశాలలు అభివృద్ధి చేయాలని చెప్పారు. అలాగే ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఇందుకు బాధ్యత తీసుకోవాలని మంత్రి అమర్నాథ్ కోరారు. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయడానికి కసింకోట మండలానికి ఖర్చు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఎమ్మెల్యే నిధుల కింద రెండు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్సార్ పంలక యశోద రవి, వైస్ ఎంపీపీ సెంటుకోట జ్యోతి, శ్రీనివాస్ నమ్మి మీనా,గణేష్, ఎమ్మార్వో సుధాకర్, డి ఈ వేణుగోపాల్, ఎండిఓ, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వ్యాయామం పై శ్రద్ధ చూపాలి

రాజవాక, (విశాఖ సమాచారమ్): శరీరానికి వ్యాయామం చాలా అవసరం అని, ప్రతి ఒక్కరు వ్యాయామం పై శ్రద్ధ చూపాలని ప్రతి రోజు వ్యాయామం చేస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని జీవీఎంసీ 87 వార్డు కార్పొరేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్ అన్నారు. వడ్లపూడి నిర్వాసిత కాలనీ మీ సేవ గ్రౌండ్ లో జీవీఎంసీ నిధులు తో శనివారం ఓపెన్ జిమ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామం చేయాలని , ప్రజలు అవసరం ఆరోగ్యం దృష్ట్యా ఏర్పాటు చేయటం జరిగింది అని ,వార్డు ప్రజలు, యువకులు ఈ జిమ్ ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ అధ్యక్షులు బి రాజన్ రాజు, బి సత్తిబాబు. కర్రి కన్నారావు, విజయరామరాజు, పి. రమణ మూర్తి. సంద్రనా సూరిబాబు, అప్పలరాజు, అశోక్. దేముడు, భాగ్య లక్ష్మి, గండేపల్లి శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి అనుహ్యస్పందన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నేటి కాలమాన పరిస్థితులు బట్టి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైకాపాఅనకాపల్లి పార్లమెంటరీ పార్టీ పరీశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. శనివారం స్థానిక గవరపాలెం వి.వి.రమణ రైతు భారతి లో జరిగిన ఉచిత మెడికల్ కాంప్ ను రత్నాకర్ ప్రారంభించి మాట్లాడారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఫ్రీ మెడికల్ కాంప్ ను కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఇలాంటి కాంప్ లను ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు వివిధ సంస్థలు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి, మోకాళ్ళ నొప్పులు తో నడవడానికి ఇబ్బంది పడే వారు ఈ వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి.రాబోయే రోజులలో చెవి,గొంతు వ్యాధులకు వైద్య నిపుణులు చే పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఇటువంటి కార్యక్రమంలు నిర్వహించన్న అనకాపల్లి జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సేవలు అమోఘమని తెలిపారు ఐకాన్ కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్లుబాబు,సింహాచలం నాయుడు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈకార్యక్రమములో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శి కాంట్రేగుల అప్పారావు, (కె2సెన్)భి శెట్టి కృష్ణ అప్పారావు, శరగడంసూకరాజు,కాంట్రేగుల విశ్వేశ్వర రావు, శిలప రాట్టి బాబి, చదరం కోటేశ్వరరావు,విల్లూరి కోటేశ్వరరావు, కర్రి శ్రీరాములు,బివిఆర్ అప్పారావు, బొడ్డేడ శేసు,యమ్ యన్ యస్ అప్పారావు. కెవిఎ నారాయణరావు,కోణతాల త్రినాధరావు బుద్ధ తాతారావు, విశాఖ డైరీ హాస్పిటల్, శ్రీధర్, క్యాంప్ కోఆర్డినేటర్ కెశవ కృష్ణ, విల్లూరి రాము పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమల రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గారెంటీ ప్రోగ్రాం కింద చిన్న పరిశ్రమలు స్థాపించి ఉపాధి పొందేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించటం జరుగుతోందని, వారికి రుణాలు మంజూరుకు బ్యాంకర్లు ముందుకు వచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బ్యాంకర్లను కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో బ్యాంకర్లు, వెలుగు అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల లబ్ధిదారులతో వర్క్ షాప్ నిర్వహించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించామని, వారిని వైతన్య పరిచి దరఖాస్తులు సేకరించామని, దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం సబ్సిడీ కోసమే కాక నిజమైన బెన్ఫాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి 70 మంది దరఖాస్తులను సంబంధిత బ్యాంకర్లకు పంపించటం జరిగిందని, వారందరికీ రుణాలు మంజూరు చేసి వెంటనే నగదు పంపిణీ చేయాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ యంత్రాంగం, బ్యాంకర్లు, లబ్ధిదారుల మధ్య పరస్పర అవగాహన, సహాయ సహకారాలు ఉండాలని కలెక్టర్ హితబోధ చేసారు.

జిల్లాలో ప్రతి మండలం నుండి కనీసం ఏడుగురు లబ్ధిదారులను గుర్తించి దరఖాస్తు చేయించాలని, డిఆర్డిఎ సిబ్బందిని ఈ సందర్భంగా ఆదేశించారు. సిబ్బంది గ్రామాల్లో పర్యటించి, గ్రామస్తులతో సర్పంచ్, పంచాయతి కార్యదర్శితో సమావేశమై వివరించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఆసక్తి ఉన్న రంగాలలో వారిచే ప్రాజెక్ట్ రిపోర్ట్ చేయించి రుణ దరఖాస్తు అందించే భాద్యత తీసుకోవాలని డిఆర్డిఎ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా లబ్ధిదారులు కేవలం సబ్సిడీ కోసమే కాకుండా గ్రామ అవసరాలను గుర్తించ అందుకు అనుగుణంగా చిన్న పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని, జిల్లా యంత్రాంగం మద్దతుగా నిలుస్తుందని సూచించారు. జిల్లాలో శత శాతం బ్యాంకు లింకేజ కల్పించి శత శాతం గ్రూపులకు లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు.

భారతీయ స్టేట్ బ్యాంకు కు 28, గ్రామీణ వికాస్ బ్యాంకు కు 16, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా కు 17, బ్యాంకు ఆఫ్ బరోడా కు 04, యుకో బ్యాంకు కు 03, బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు లకు ఒక్కొక్కటి చొప్పున టైలరింగ్, టెంట్ హౌస్, బైక్ మెకానిజం, ఫ్లై-యాష్ బ్రిక్స్, ఫుడ్ ఫర్నిచర్, పసుపు, కారం మిల్లు, హోటల్, మినీ రైస్ మిల్, వెల్డింగ్, తదితర పరిశ్రమలు ఏర్పాటుకు 70 దరఖాస్తులు రాగా ఆయా దరఖాస్తులను జిల్లా కలెక్టర్, జిల్లా లీడ్ మేనేజర్, స్మాల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంకు మేనేజర్ లు బ్యాంకర్లతో చర్చించి వారి అనుమానాలు నివృతి చేయటం ద్వారా రుణాలు మంజూరుకు మార్గం సుగమం చేసారు. ఈ సందర్భాంగా అత్యధిక రుణాలు మంజూరు చేసిన వారిని అభినందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.:ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సూరజ్ గనొరె, డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ పి మురళి, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎన్ రవికుమార్, చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు, పలువురు బ్యాంకు మేనేజర్లు, డిఆర్డిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి- వాల్తేరు డివిజన్‌ను కొనసాగించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధికోసం విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై రోజుకొకమాటతో ఉత్తరాంధ్ర వాసులను, ముఖ్యంగా విశాఖ ప్రజల మనోభావాలతో ఆటలాడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం గారు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ మరియు వాల్తేరు డివిజన్‌ను కొనసాగించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

నిన్న రాజ్యసభలో బిజెపి ఎంపి జివిఎల్ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో బేటీ అయ్యానని విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుకు హామీనిచ్చారని అన్నారు. కాని ఎప్పుడు అపరేషన్స్ ప్రారంభిస్తారో హామీ మాత్రం వెల్లడిరచకపోవడం వెనుక తమ కుటిల నీతి కనబడుతుంది. గత పార్లమెంట్ సమావేశాల్లో విశాఖ రైల్వేజోన్‌పై అస్యూరెన్సస్ కమిటీ ఇచ్చిన హామీలను రద్దుచేయాలని నివేదించారు. మొన్నటివరకు కోస్తా రైల్వేజోన్‌కు సంబంధించిన డిపిఆర్‌నే చూడలేదని ప్రకటించిన రైల్వే మంత్రి తాజాగా అందులో ఏముందో పరిశీలించకుండానే హామీ ఇవ్వడమనేది ఆచరణయోగంకాదని తేటతెల్లమౌతుంది. తమ రాజకీయ లబ్ధికోసం పూటకొకమాటతో బిజెపి మంత్రులు, ఎంపిలు ఉత్తరాంధ్ర ప్రజను మోసం చేయాలని చూస్తున్నారన్నారు.

విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ప్రత్యేకహోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి, విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకుండా మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇంత అన్యాయానికి గురిచేస్తున్న కేంద్ర బిజెపిపై అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు నోరుమెదకపోవడం ఆంధ్ర ప్రజలను మోసం చేయడమే. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, వాల్తేరు డివిజన్‌ను కొనసాగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

నగరంలో వాడే వీడు సినిమా 50 రోజుల సంబరాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రవి వెన్నెల హీరోహీరోయిన్లుగా అవంతి మరియు tara క్రియేషన్స్ పతాకంపై కెఎరుకొండ, గోపి కృష్ణ దర్శకత్వంలో ఇటీవలే ఓ టి టి.ద్వారా విడుదలై అఖండ విజయం సాధించింది.. 25,లక్షల.వీవర్స్ తో.. నేటికి 50యాభై రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, భారీ ఎత్తున సక్సస్ వేడుకలు జరిగాయి . గాజువాకలో డి వి ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ లో ,50రోజుల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. యూనిట్ సభ్యులు కళాకారులు ఈ చిత్రంలో నటించిన పిలా రమణ గణేష్ ..బాబు దేవ్ ... రమణ గణేష్ భారీ కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దర్శకుడు కోరుకొండ గోపి కృష్ణ మాట్లాడుతూ స్త్రీ నేపథ్యంలో కథను అల్లుకుని తారాగణం ఎంచుకుని. పగర్చుండేగా ప్లాన్‌తో మంచి మంచి లొకేషన్లో చిత్రం తీయడం జరిగిందన్నారు. త్వరలోనే తదుపరి చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ చిత్రంలోని పోలీస్ కమిషనర్ ...పాత్రధారి బాబుదేవ్... మాట్లాడుతూ. దర్శకుడు శ్రమకు పరిశ్రమకు లభించిన తొలి విజయమని కొనియాడారు. గోపి కృష్ణ గారు అకుంఠిత దీక్ష పట్టుదల అయనే ఈ చిత్రాన్ని విజయవంతం చేశారని ఇలానే తన దర్శకత్వంలో నటించాలని ప్రతి నటుడు కోరుకుంటారని ఇంకా ఎన్నో ఎన్నో చిత్రాలు అఖండ విజయాలు సాధించాలని ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో అల్లు శ్రీ రామ నాయుడు కిరణ్, సుబ్రమణ్యం, కిరణ్, మేడి ఈశ్వరరావు రాంబాబు ఇతర సాంకేతిక నిపుణులు ఈ చిత్రంలో నటించిన నటీనటులు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటు ప్రభుత్వ రంగం అమ్మకం ఆపి దేశభక్తిని నిరూపించుకోండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాన్ని ఆపి తమ దేశభక్తిని నిరూపించుకోవాలని విశాఖజిల్లా కార్మిక, ప్రజా సంఘాల జెఎసి డిమాండ్ చేస్తోంది.

జెఎసి సమావేశం జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు వి.రామమోహన్‌కుమార్ అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు వైస్‌ఛైర్మన్ బి. నాగభూషణం, కన్వీనర్లు ఎన్.కనకారావు, వై.మస్తానమ్మ, వి.రామమోహన్ కుమార్ మాట్లాడుతూ అగస్టు15న ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగుర వేయాలని, మొబైల్ ప్రొఫైల్ పిక్‌లో జాతీయ జెండాను పెట్టుకోవాలని ప్రధాని, బిజెపి పాలకులు ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజలకు జాతీయ జెండాలు, స్మార్ట్ ఫోన్లు, కొనుగోలు చేసే శక్తి వున్నా లేకున్నా ప్రజల హృదయాల్లో దేశభక్తి తమ జీవితంలో భాగంగా నరనరాన వుంది. ఇపుడు కొత్తగా దేశభక్తి గురించి ప్రజలకు సూక్తులు చెప్పనవసరం లేదు.

స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగ సంస్థలు ప్రజలు ఆస్తి, వేలాది మంది రైతులు లక్ష ఎకరాల భూమి త్యాగం. దేశ అర్థిక స్వావలంభనకు పట్టుకొమ్మలు. కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లక్షల కోట్లు పన్నులు, డివిడెంట్లు రూపంలో చెల్లిస్తున్నాయి. కార్మిక చట్టాలను అమలు చేస్తున్నాయి. ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనార్టీ, మహిళ, వికలాంగ ప్రతిభావంతులకు సామాజిక న్యాయం కల్పిస్తున్నాయి. సిఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. చివరకు కోవిడ్ రోగులకు ఆక్సిజన్ అందించలేక మోడీ ప్రభుత్వం చేతులెత్తేస్తే లిక్విడ్ ఆక్సిజన్ అందించి రోగుల ప్రాణాలు కాపాడిన సంజీవినులు మన స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ బంగారు బాతులను స్వదేశ, విదేశ కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం కారు చౌకగా తెగనమ్ముతోంది. ఇది దేశభక్తా! దేశ ద్రోహమా! దేశభక్తి ప్రధానికి, బిజెపి పాలకులకు అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నాము. స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగం, ప్రజల ఆస్తుల అమ్మకం వెంటనే నిలిపివేసి తమ దేశభక్తిని నిరూపించుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ప్రజలకు దేశభక్తి సూక్తులు చెప్పి సంపదను తన మిత్రులైన కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు ఆపకపోతే మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన శాస్తి చెప్పక తప్పదని హెచ్చరించారు.

జెఎసి నిర్ణయాలు : మహాప్రదర్శన : స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ రక్షణకు జెఎసి ఆధ్వర్యంలో జివియంసి గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న రిలే దీక్ష లకు 500 రోజులు పూర్తవుతుంది. ఈ సందర్భంగా ఆగస్టు 14 ఉ?10గంటలకు జగదాంబ జంక్షన్ నుండి జివియంసి గాంధీ విగ్రహం వరకు అనంతరం మహాప్రదర్శన సభ నిర్వహిస్తాం. పోరాటాన్ని ఉధృతం చేసే ప్రణాళిక ప్రకటిస్తాము. ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

పోస్టాఫీసులు, పోస్టల్ డిపార్టుమెంట్లను ప్రయివేటీకరించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పోస్టల్ ఉద్యోగులు దేశవ్యాప్తంగా ఈ నెల 10న పోస్టల్ సమ్మెకు ఉద్యోగుల సంఘాలు పిలుపునిచ్చాయి. దీనిని జెఎసి బలపరుస్తున్నది.

ఆంధ్రరాష్ట్రంలో తమ సమస్యల పరిష్కారానికై వివిధ ప్రజా సంఘాలు ప్రభుత్వానికి తమ నిరసనను తెలియచేసే హక్కును ప్రభుత్వం నిర్భంద ద్వారా హరిస్తున్నది. ముందస్తు అరెస్టులు, పోలీసుస్టేషన్‌లో నిర్భందాలు, దాడులు పెరగడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిరచి. ప్రభుత్వం తమ నిర్భంద కాండను విడనాడాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో టిఎన్‌టియుసి నాయకులు పిళ్ళా వెంకటరమణ, సిఐటియు నాయకులు ఆర్‌కెవిఎస్ కుమార్, ఎస్. జ్యోతిశ్వరరావు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు బి.టి.మూర్తి, ఐఎఫ్‌టియు కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, డివైఎఫ్ నాయకులు యు.ఎస్.ఎన్.రాజు, మోటారు ట్రాన్స్‌పోర్టు నాయకులు జి.అప్పలరాజు, పి.ఎన్.ఎం. నాయకులు ఎం.ఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.

9 వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంకు ముఖ్య మంత్రి : కలెక్టర్



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈ నెల 09 వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాడేరు రానున్నరని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు . ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి సన్నాహక సమావేశం పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగింది . సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సవం అందర్నీ ఆకట్టుకునే విధంగా నిర్వహించాలని , అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ సూచించారు . సభా వేదిక , బ్యాక్ డ్రాప్ , సీటింగ్ ఏర్పాటు సంయుక్త కలెక్టర్ , సబ్ కలెక్టర్ పర్యవేక్షిస్తాలన్నారు . హెలిపాడ్ , గ్రీన్ రూమ్ , హెలిపాడ్ నుండి కనెక్టివిటీ రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలనీ , ఆర్ %ఉ% బి , గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని డిపిఒను , గిరిజనులకు అస్సుల పంపిణీ ఏర్పాట్లు చూడాలని , డిఆర్వొ పిడి ని ఆదేశించారు . ఒక అంబులెన్సు , డాక్టర్ , ఇతర సిబ్బంది , బ్లడ్ సిద్ధం చేసుకోవాలని , డిఎంహెచ్చను అదేశించారు . పండగ వాతావరణంలో ఆదివాసి దినోత్సవం నిర్వహించేందుకు ఏలుగా , గిరిజన సంస్కృతి , సాంప్రదాయాలు ప్రతిబింబిచేలా ఛాయా చిత్ర ప్రదర్శన , సంగీత , నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు . సభ ప్రాంగణం వద్ద వివిధ శాఖల అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రస్పుటించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలనీ సూచించారు . ఫోటోకాల్ , అహ్వాన పత్రిక ముద్రణ డిఆర్ఎ చూడాలన్నారు . విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని , మూడు జనరేటర్లను కూడా సిద్ధం చేయాలనీ ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు . స్థానిక పాడేరు శాసన సభ్యులు కే . భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పండగ వాతావరణంలో అందర్నీ ఆకట్టుకునే విధంగా నిర్వహించాలని , గిరిజన ప్రముఖులను చిరు సత్కారం చేయాలని , గిరిజన నృత్యాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు . ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ మాట్లాడుతూ 09 వ తేదీ ఉదయం 11.00 గంటలకు ముఖ్య మంత్రి విచ్చేసే అవకాశం ఉందని , మధ్యాహ్నం 02.00 గంటల వరకు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు . అందుకు తగిన ఏర్పాట్లు పకడ్బందిగా నిర్వహిస్తామని తెలిపారు . ఇప్పటికే యాంకరింగ్ వ్యక్తులను గుర్తించామని , తుడుము డప్పు వాయిద్యాలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు . జిల్లా ఎస్ పి సతీష్ కుమార్ మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తామని , అవసరమైతే ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకుంటామని, బారికేడింగ్ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఏ . అభిషేక్ , డిఆర్ఎ బి దయానిధి, అన్ని శాఖల జిల్లా అధికారులు , ఐటిడిఎ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ పనులు వేగవంతం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉపాధి హామీ పథకంలో చేపట్టిన అమృత్ సరోవర్ - చెరువు పూడికతీత పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సబ్బవరం మండలం లోని బాట జంగాల పాలెం చిక్కాల చెరువు లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న కూలీలను కలిసి చేతవాలు సక్రమంగా అందుకున్నదా అని అడిగి తెలుసుకున్నారు. చెరువు పనులు వారం రోజుల్లోగా పూర్తి చేస్తామని చెరువు విస్తీర్ణం, అయకట్టు గురించి డ్వామా పి డి కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట డ్వామా పిడి ఆర్. పూర్ణిమా దేవి, ఏపీవో శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గ గంగాభవాని

రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ(విజిట్ చేసే ఉన్న సైట్
ఒక ఎకరా 5 సెంట్లు మామిడి తోట
భూమి 1.5 సెంట్లు (5082 గజాలు)
సెంట్ కేవలం 42000(గజం 868 మాత్రమే
తారు రోడ్డు కేవలం 1 కి.మి.
తూర్పు సిసిరోడ్డు ఫేసింగ్ పడమట మట్టి రోడ్డు
రెండు వైపులా రోడ్డు ఫేసింగ్ అనకాపల్లి 20 కిలోమీటర్లు
చోడవరం కి 10 కిలోమీటర్లు
భూమి అమ్మ దల్లిన. కొన దలచిన
బి.వి.ఆర్. మూర్తి
8143122188, విశాఖ డిస్ట్రిక్ట్ & అనకాపల్లి డిస్ట్రిక్ట్

కొత్తపల్లి బుచ్చయ్యపేటలో 'గడప గడపకు' మంత్రి గుడివాడ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలంలోని కొత్తపల్లి బుచ్చయ్యపేటలో శనివారం జరిగిన గడపక గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో గ్రామ పొలిమేర నుంచి మంత్రి అమర్నాథ్ కు స్వాగతం పలికారు.గజమాలతో సత్కరించి గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోలాటం ఆడుతూ మంత్రి అమర్నాథ్ ను మహిళలు గ్రామంలోని పలు ప్రాంతాలకు తీసుకువెళ్లారు.

ఇంటి ఇంటికి వెళ్లి జగన్మోహనరెడ్డి ఇస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అమర్నాథ్‌అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ చిన్నారులకు ఆశీస్సులు అందజేస్తూ అమర్నాథ్ పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా పేరంటాలపాలెం, కొత్తపల్లి మీదుగా బయ్యవరం వరకు 1.50 కోట్లతో ఏడు కిలోమీటర్ల మేర నిర్మించనున్న రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.కొత్తపల్లి హై స్కూల్ లో 49 లక్షలతో అదనంగా నాలుగు రూములకు భూమి పూజ చేశారు అదే హై స్కూల్ ఎలిమెంటరీ స్కూల్ లో ఫస్ట్ ఫేస్ నాడు-నేడు మంత్రి అమర్నాథ్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమంలో కసింకోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కంగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జెడ్పిటిసి దంతలూరి శ్రీధర్ రాజు,జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కొత్తపల్లి సర్పంచ్ కరణం శ్యామ్ సన్, అడ్డేపల్లి శ్రీను, కసింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి-శ్రీనివాస్, సమ్మి మీనా-గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సామినాయుడు , మలసాల కిషోర్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, ఉడి చిన్నబాబు, బుచ్చయ్యపేట సర్పంచ్ కోన నాయుడు, మురళి, ఎంఈఓ దివాకర్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చంటిపిల్లలకు తల్లిపాలు అమృతి శ్రేష్టం

పాడేరు, (విశాఖ సమాచారమ్): చంటిపిల్లలకు తల్లిపాలు అమృత శ్రేష్టమైనవని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు . తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో శనివారంఐటిడి ఏ సమావేశ మందిరంలో తల్లిపాల అవసర్యకతపై నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పిల్లల మానసిక , శారీరక ఎదుగుదలకు దోహదపడతయన్నారు . ఐసిడి ఎస్ క్షేత్ర స్థాయి అధికారులు , సిబ్బంది తల్లిపాల అవసర్యకతపై గర్భములకు , బాలికలకు అవగాహన కల్పించాలన్నారు . అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గుడ్లు , పాలు , ఇతర సరుకులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు . మూడ నమ్మకాలను విడనాడి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ పోషకాహారాన్ని వినియోగిసుకోవాలన్నారు . పోషకాహార తీసుకుంటే పిల్లలకు సరిపడా పాలు ఉత్పత్తి అవుతాయన్నారు . గర్భములు , బాలికుల సమస్యలను అంగన్వాడీ కేంద్రాలలో చర్చించుకుని పరిశుభ్రగా ఉండాలన్నారు . ఐటిడి ఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు అమృత హల్యమని అన్నారు . బిడ్డకు అది మొదటి టీకా మాంటిదని పేర్కొన్నారు . తల్లిపాలు బిడ్డకు పట్టడువలన పల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు . తల్లులు పాలు పట్టే విధానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు . తల్లి పడుకుని లేదా నిద్రపోతూ చిన్నపిల్లలకు పాటుపట్టడువలన పిల్లలు ఎక్కువ పాలు తాగడు వలన ప్రమాదాల భారిన పడతారని అన్నారు . నిర్దిష్టమైన పద్ధతో తల్లి బిడ్డకు పాలు తాగించాలన్నారు . గర్భవతులు అనుపత్రులలోనే ప్రసమించాలని సూచించారు . ప్రసవ సమయానికి ముందుగానే బర్త్ వెయింట్ హాలుకు చేరుకుని సభ్రప్రసమ పొందాలన్నారు . ఆనయ పలువురు గర్భవతులకు సీమణాలు నిర్వహించారు . చిన్నారులకు అన్న ప్రాసన చేసారు . ఈ కార్య క్రమంలో సబ్ కలెక్టర్ ఏ . అభిషేక్ , ఎడి ఎంహెచ్ ఓ డా . కె.లీలా ప్రసాద్ , ఆర్ చిన్నయిదేవి , ఐసిడి ఎస్ పిడి సూర్యలక్ష్మి సిడిపి ఓ రూప్సిరాణి , సూపర్ వైజర్లు , అంగన్వాడీ కార్యకర్తలు , తల్లులు పాల్గొన్నారు .

జనహిత మ్యాట్రిమోనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ,
(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)
విశాఖపట్నం-530003

తేది : 21-8-2022, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283
9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.